1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152



Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 176 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 18 మే 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 176 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 18 May 2025 PAGES : 8 PRICE : 3/-

# ఉగ్రవాదుల అంతమే.. మన సంకల్పం

(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 17)

'ప్రపంచంలోని ఉగ్రవాదుల అంతమే... మన సంకల్పం. పహల్గాం పేరు వింటేనే భారతీయుల్లో కోపం, ఉద్వేగం ఉబికి వస్తున్నాయి. భార్య ముందే భర్తను, కొడుకు ముందే తండ్రిని.. మతం పేరు అడిగి చంపేశారు. ఈ ఘటనతో మనందరిలో బాధ, ఆవేదన, ఆవేశం కట్టలు తెంచుకుంటున్నాయి. ఆడబిడ్డల నుదుటి తిలకం చెరిపేసిన ఒక్క ఉగ్రవాదీ భూమ్మీద ఉండడానికి వీల్లేదని.. ఆపరేషన్ సిందూర్‌కు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. దేశమంతా ప్రతీకారంతో రగిలిపోతున్న వేళ.. ఉగ్రవాదంపై పోరులో మన రక్షణ దళాలు చూపించిన ధైర్యసాహసాలకు సెల్యూట్ చేస్తున్నా. దేశమే గర్వించదగ్గ సైనిక దళాలు మనకు ఉండడం అభినందనీయం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.



**తిరంగా యాత్రలో పాల్గొన్న ప్రజలు**

విజయవాడ ఎం.జి.రోడ్డులోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్‌సర్కిల్ వరకు మూడు కిలోమీటర్లు.. వేలమందితో కలిసి తిరంగా యాత్రను శుక్రవారం చేపట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ఉగ్రవాద సమస్య ప్రపంచాన్నే పట్టి పీడిస్తోందన్నారు. 'ఉగ్రవాదంపై పోరాడుతున్న ఒకే ఒక్క దేశం భారత్. ఒకే ఒక్క నాయకుడు నరేంద్రమోదీ. భారతదళాల పరాక్రమాన్ని కీర్తిస్తూ.. మే 16 నుంచి 18 వరకు రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లోనూ తిరంగా యాత్రలు చేపడుతున్నాం. ఈ ర్యాలీలకు ప్రజలే శ్రీకారం చుట్టారు. ఇదో ప్రజా ఉద్యమం. మన ఆడబిడ్డల కుంకుమ చెరిపేసిన వాళ్లపై ఆపరేషన్ సిందూర్‌తో ప్రతీకారం తీర్చుకున్నాం. తీవ్రవాదులందరికీ ఇదో హెచ్చరిక. దేశంలోకి ఏ తీవ్రవాది అడుగుపెట్టినా వారికి అదే చివరి రోజు. ఉగ్రమూకలు ప్రపంచంలో ఏ మూల దాక్కున్నా వారిని అంతం చేయాలన్నదే మోదీ సంకల్పం. ఆయన సంకల్పానికి మనం సంపూర్ణ మద్దతు ఇద్దాం. జాతి పునర్నిర్మాణంలో అందరం భాగస్వాములం కావాలి' అని చంద్రబాబు పేర్కొన్నారు.



**తిరంగా యాత్రలో ఒకే జెండాతో సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి**

**శత్రువుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాం**

'ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికుల ధైర్యం చూశాం, మనం తయారు చేసుకున్న ఆయుధాలను చూశాం. మేం ఎవరి జోలికి రాము.. ఎవరిపైనా యుద్ధం చేయం. తీవ్రవాదులు మా దేశానికి వస్తే మాత్రం.. -మిగతా 2లో

## అమెరికా సుప్రీంకోర్టుపై ట్రంప్ అసహనం

వలసదారుల బహిష్కరణ కేసులో అమెరికా సుప్రీంకోర్టు తీర్పు

చట్టవిరుద్ధంగా వచ్చినవారిని బలవంతంగా పంపలేమన్న కోర్టు

ఇది అమెరికాకు ప్రమాదకరమైన రోజన్న ట్రంప్



4

## దేశంలో మొదటిసారిగా తడి చెత్త, పొడి చెత్త సేకరణను తెనాలి మున్సిపాలిటీ ప్రారంభించడం గర్వకారణం

తెనాలిలో వివిధ కార్యక్రమాలను పరిశీలించిన మంత్రి నాదెండ్ల

ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకున్న వైనం

స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపు



(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 17)

భారతదేశంలో మొట్టమొదటిసారిగా తడి చెత్త, పొడి చెత్త వేర్వేరు సేకరణను తెనాలి మున్సిపాలిటీ ప్రారంభించడం -మిగతా 2లో

## జ్ఞానపీఠ్ పురస్కారం స్వీకరించిన గుల్జార్, రామభద్రాచార్య



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 17)

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుక్రవారం 2023వ సంవత్సరానికి జ్ఞానపీఠ్ పురస్కారాన్ని ప్రముఖ కవి, సినీ గేయరచయిత గుల్జార్‌కు, సంస్కృత పండితుడు జగద్గురు రామభద్రాచార్యకు అందజేశారు. గుల్జార్ అసలు పేరు సంపూర్ణ సింగ్ కాలరా. హిందీ సినిమాల్లో గొప్ప గేయరచయితగా పేరు తెచ్చుకున్నారు. అద్భుతమైన ఉర్దూకవుల్లో ఒకరిగా పేరుంది. అనారోగ్య కారణాలతో ఈ కార్యక్రమానికి గుల్జార్ హాజరుకాలేకపోయారు. 75 ఏళ్ల జగద్గురు రామభద్రాచార్య చిత్రకూట్‌లోని తులసీ పీఠ్ వ్యవస్థాపకుడు. ప్రముఖ హిందూ ఆధ్యాత్మిక గురువు, సంస్కృత పండితుడు. 240కు పైగా గ్రంథాలు రాశారు. ఆయన రాష్ట్రపతి చేతుల మీదుగా నగదు పురస్కారం, సరస్వతి కాంస్య విగ్రహం అందుకున్నారు. సాహిత్యానికి, సమాజానికి రామభద్రాచార్య చేసిన సేవలను ముర్ము కొనియాడారు. 90 ఏళ్ల గుల్జార్‌ను కూడా అభినందించారు. అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## దివ్యాంగుల సర్టిఫికెట్ల జారీపై ఏపీ సర్కార్ కీలక నిర్ణయం

దివ్యాంగులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలన్న మంత్రి డోలా

మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కూడా సదరం స్లాట్ బుకింగ్‌కి చర్యలు



2

స్లాట్ బుకింగ్ చేసుకున్న రోజు నుంచి నెల రోజుల లోపు సదరం సర్టిఫికెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్న మంత్రి

## మాజీ మంత్రి కాకాణికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 17)

క్వార్ట్జ్ ఖనిజం అక్రమ తవ్వకాల కేసులో వైకాపా నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ముందస్తు బెయిలు కోసం ఆయన దాఖలుచేసిన పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఈ మేరకు జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ అర్వింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీచేసింది. ఆయన పిటిషన్‌లో తనపై ఉన్న పాత కేసుల వివరాలను చెప్పకపోవడంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేస్తూ పిటిషన్‌ను కొట్టేయడానికి ఉపక్రమించింది. ఈ దశలో కాకాణి తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి అవకాశం ఇవ్వాలని కోరడంతో ధర్మాసనం 'డిస్మిస్డ్ యాజ్ విత్‌డ్రాన్'గా పేర్కొంటూ ఉత్తర్వులు జారీచేసింది. ఈ కేసులో ముందస్తు బెయిలు కోసం తాను దాఖలుచేసిన పిటిషన్లపై విచారణను ఆరు వారాలు వాయిదా వేస్తూ 2025 ఏప్రిల్ 21, మే 5వ తేదీల్లో ఏపీ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆయన దాఖలుచేసిన పిటిషన్లపై శుక్రవారం ధర్మాసనం పరిశీలించి నోటీసులు జారీచేయడానికి సిద్ధమవుతుండగా ఏపీ ప్రభుత్వం తరఫున హాజరైన -మిగతా 2లో

## తుర్కియేతో తెంచేసుకుందాం

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 17)

మనదేశంలో మారణకాండకు పాల్పడిన తీవ్రవాదుల పీచమణిచేందుకు పాకిస్థాన్‌పై మనదేశం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్‌కు బహిరంగంగా మద్దతు ప్రకటించిన తుర్కియే దేశంపై భారత్‌లోని అన్ని వర్గాలు మండిపడుతున్నాయి. ప్రపంచ దేశాల్లో అత్యధికం మనదేశానికి మద్దతు పలుకగా, ముస్లిం దేశాల్లో తుర్కియే, అజర్‌బైజాన్ మాత్రం పాకిస్థాన్‌కు మద్దతుగా నిలిచాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు దేశాలతో వాణిజ్య సంబంధాలు తెంచుకోవాలని దేశీయ వర్గాలు నిర్ణయించాయి.



**స్పష్టమైన సందేశం పంపాలి: రత్నాభరణాల మండలి**

తుర్కియే, అజర్‌బైజాన్ దేశాలతో అన్ని వ్యాపార లావాదేవీలను రద్దు చేసుకోవాలని అఖిల భారత రత్నాభరణాల దేశీయ మండలి (జీజేసీ) కోరింది. 'దేశ సమగ్రతకు భారత రత్నాభరణాల రంగం మద్దతుగా నిలుస్తుంది. తుర్కియే, అజర్‌బైజాన్‌తో ఉన్న అన్ని లావాదేవీలను ప్రతి ఆభరణ తయారీదారు, ట్రేడరు, టోకువర్తకులు నిలిపివేయాలని పిలుపునిస్తున్నామ'ని జీజేసీ ఛైర్మన్ రాజేశ్ రోక్డే పేర్కొన్నారు. వాణిజ్యాన్ని నిలిపేయడం ద్వారా ఒక స్పష్టమైన సందేశం పంపాలన్నదే తమ లక్ష్యమన్నారు. -మిగతా 2లో

## 23 నిమిషాల్లో పాక్‌కు చుక్కలు చూపించాం

మన శక్తిని అంగీకరించిన దాయాది దేశం

గుజరాత్‌లో రాజ్‌నాథ్ సింగ్



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 17)

పాకిస్థాన్‌తో సైనిక ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టిన వేళ రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం గుజరాత్‌లోని భుజ్ వైమానిక స్థావరాన్ని సందర్శించారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో సైనికులపై ఆయన ప్రశంసల వర్షం కురిపించారు. పాకిస్థాన్ ఎన్నోఏళ్లుగా పెంచి..పోషిస్తున్న ఉగ్రవాదాన్ని భారత సైన్యం కేవలం 23 నిమిషాల్లో తుడిచి పెట్టేసిందన్నారు. మన సైనికుల పరాక్రమం చూసి దేశ, విదేశాల్లోని భారతీయులు గర్విస్తున్నారని తెలిపారు. మన బ్రహ్మోస్ క్షిపణి శక్తిని దాయాది దేశం కూడా అంగీకరించిందని పేర్కొన్నారు.

**మసూద్ అజార్‌కు పాక్ రూ.14 కోట్ల పరిహారం**

ప్రస్తుత సమయంలో పాకిస్థాన్‌కు సాయంపై ఐఎంఎఫ్ పునరాలోచించాలని ఈ సందర్భంగా రాజ్‌నాథ్ కోరారు. ఐఎంఎఫ్ ఆర్థిక సాయాన్ని ఉగ్రవాదానికి మౌలిక సదుపాయాలు సమకూర్చేందుకు ఉపయోగిస్తారని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన ఉగ్రవాద స్థావరాలను పునర్నిర్మించడానికి జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు రూ.14 కోట్లు ఇస్తున్నట్లు పాక్ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. పాక్‌కు నిధులు మంజూరు చేస్తే పరోక్షంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినట్లే అవుతుందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు.

**ఇది ట్రైలర్ మాత్రమే..**

భారత్- పాకిస్థాన్ కాల్పుల విరమణపై రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. "అటువైపు నుంచి ఎలాంటి ఘర్షణలు తలెత్తకపోతే మంచిదే. కానీ కాల్పుల విమరణ ఉల్లంఘన జరిగితే వారికి కఠినమైన శిక్ష తప్పదు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగిసిపోలేదు. ఇప్పటివరకు జరిగింది కేవలం ట్రైలర్ మాత్రమే. సరైన సమయంలో పూర్తి సినిమా చూపిస్తాం" అని వ్యాఖ్యానించారు.

మొదటి పేజీ తరువాయి

# ఉగ్రవాదుల అంతమే.. మన సంకల్పం

మీకు అదే చివరి రోజని హెచ్చరిస్తున్నా. మనందరం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమని చెప్పాల్సిన సమయమిది. ఇలాంటి సమయంలో బలమైన నాయకుడు ఉంటే సరైన నిర్ణయాలు తీసుకుంటారని మోదీ నిరూపించారు' అని చంద్రబాబు తెలిపారు.

**మురళీ నాయక్‌కు జోహార్లు**

'ఆపరేషన్ సిందూర్‌లో ప్రాణాలు కోల్పోయిన మురళీనాయక్‌కు జోహార్లు. తన త్యాగంతో చిరంజీవిగా మిగిలిపోయిన అమరజీవి మురళీనాయక్. అతడి స్ఫూర్తిని మనం ఎప్పటికీ గుర్తుపెట్టుకుందాం. మనల్ని, దేశాన్ని కాపాడేందుకు ప్రాణాలు అర్పిస్తున్న జవాన్లు అందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నాను. వాళ్ల పోరాటం వల్లే.. మనం క్షేమంగా ఉంటున్నాం. మన దేశ గౌరవం, బలం, బలగం మన సాయుధ దళాలే' అని చంద్రబాబు చెప్పారు.

**యాత్రలో జాతీయ జెండాలతో బాల కళాకారిణులు**
**ఉప్పొంగిన దేశభక్తి**

శుక్రవారం సాయంత్రం నిర్వహించిన తిరంగా యాత్రలో దేశభక్తి ఉప్పొంగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు సత్యకుమార్‌యాదవ్, నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారథి, భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని), ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోండా ఉమా, బోడే ప్రసాద్, శాసనమండలి విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ, హరిప్రసాద్, వేలమంది ప్రజలు కలిసి పతాకాలను చేతబట్టుకుని.. ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. యాత్ర మూడు కిలోమీటర్లు సాగింది. దారిపొడవునా భారత్‌మాతాకీ జై.. అని నినదిస్తూ, జెండాలను రెపరెపలాడిస్తూ ముందుకు సాగారు. సీఎం చంద్రబాబు, పవన్‌కల్యాణ్, పురందేశ్వరి మాట్లాడుతున్న సమయంలోనూ.. వందేమాతరం, భారత్‌మాతాకీ జై అన్న ప్రతిసారీ వేలమంది జయజయ ధ్వానాలు పలికారు.

**మన దేశంలోకొస్తే.. వారి ఇళ్లలోకి వెళతాం**
**– ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

'పాకిస్థాన్ ఆటలు ఇక సాగవు. మీరు మా దేశంలోకి వచ్చి కొడితే.. మేం మీ ఇళ్లలోకి వచ్చి మరీ కొడతాం. భారతదేశ అభివృద్ధిని చూసి ఓర్వలేకే పాకిస్థాన్ ఉగ్రవాదులను పెంచి పోషించి మనపై దాడులకు పాల్పడుతోంది. ముంబయి, కోయంబత్తూర్, హైదరాబాద్ వరుస బాంబు పేలుళ్లన్నింటి వెనుక పాకిస్థాన్ హస్తం ఉంది. మన శాంతివచనాలు వారికి పనిచేయవు. ఇప్పటివరకూ సహనంతో మా చేతులను కట్టేశారు. ఇక వారి ఆటలు సాగనివ్వబోమని ఆపరేషన్ సిందూర్‌తో చేసి చూపించాం. మనం దేశానికి చేయగలిగింది ఒక్కటే. సైన్యానికి అండగా మేమున్నామనే ధైర్యం చెప్పడమే. దేశం లోపల ఉన్న కొంతమంది సూడో సెక్యులరిస్టులు.. మన సైన్యాన్ని బలహీనపరిచేలా, కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు. అలాంటి వారికి బలంగా సమాధానం చెప్పి వారి **నోళ్లు మూయించడం పౌరులందరి కర్తవ్యం.'**

**వారి నుంచి అంత కంటే ఆశించకండి**

'సెలబ్రిటీలు, సినీ హీరోలు దేశభక్తి గురించి ఏమీ మాట్లాడటం లేదు.. ఎందుకని అడుగుతున్నారు. కానీ.. వారెవరూ దేశాన్ని నడిపేవాళ్లు కాదు. వాళ్లు వినోదాన్ని పంచేవాళ్లు మాత్రమే. వారినుంచి అంతకుమించి దేశభక్తిని ఆశించకండి. మురళీనాయక్ లాంటి దేశం కోసం ప్రాణాలు అర్పించిన వాళ్లే నిజమైన దేశభక్తులు.'

**ఉగ్రవాదులకు బలమైన సందేశాన్నిచ్చాం**
**– పురందేశ్వరి, భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు**

26 మంది అమాయకులైన భారత పౌరులను ఉగ్రమూకలు పొట్టన పెట్టుకోవడంతో.. వారికి మనం దీటుగా సమాధానం చెప్పాం. ఉగ్రవాదులకు ఒక బలమైన సందేశాన్ని మోదీ ఇచ్చారు. నీరు, రక్తం సమాంతరంగా పారకూడదనే బలమైన సందేశాన్ని పొరుగు దేశానికిచ్చాం. అందుకే పాకిస్థాన్ తోకముడిచి.. సింధూ జలాలను వదలాలని బతిమాలుకునే పరిస్థితికి వచ్చింది. తిరంగా యాత్రకు ఎవరినీ పిలవకుండానే వేలమంది తరలివచ్చి మన సైన్యానికి సంఘీభావం తెలపడం అభినందనీయం. ఇక్కడికొచ్చిన వారందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నా.

# అమెరికా సుప్రీంకోర్టుపై ట్రంప్ అసహనం

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 17)

అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన ఓ తీర్పుపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ వలసదారుల బహిష్కరణకు సంబంధించిన కేసులో న్యాయస్థానం వెలువరించిన ఆదేశాలను ఆయన తీవ్రంగా ఖండించారు. వెనెజులాకు చెందిన ఓ ముఠాను దేశం నుంచి బహిష్కరించేందుకు ట్రంప్ చేసిన ప్రయత్నాలకు సుప్రీంకోర్టు అడ్డుకట్ట వేయడమే ఈ ఆగ్రహానికి కారణం. ఈ మేరకు ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఓ పోస్టు పెట్టారు. "చట్టవిరుద్ధంగా మన దేశంలోకి ప్రవేశించిన వారిని బలవంతంగా వెనక్కి పంపేందుకు అనుమతించబోమని సుప్రీంకోర్టు తాజాగా తీర్పు ఇచ్చింది" అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు. "అలాంటి వారిలో చాలామంది హంతకులు, మాదకద్రవ్యాల వ్యాపారులు, ఇతర నేరస్థులు ఉన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వల్ల వారిని చట్టబద్ధంగా దేశం నుంచి పంపించడానికి ఏళ్ల సమయం పడుతుంది. ఈలోగా వారు దేశంలో మరెన్నో నేరాలకు పాల్పడే అవకాశం ఉంది" అని ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ పరిస్థితి అమెరికన్లకు తీవ్ర హాని కలిగిస్తుందని, కోర్టు తీర్పు మరింత మంది నేరగాళ్లు దేశంలోకి అక్రమంగా రావడానికి ప్రోత్సాహం అందించినట్లే అవుతుందని ట్రంప్ వ్యాఖ్యానించారు. "వారు ఇక్కడికి వచ్చి విధ్వంసం సృష్టిస్తారు. మాజీ అధ్యక్షుడు జో బైడెన్ హయాంలో లక్షలాది మంది క్రిమినల్స్ అక్రమంగా దేశంలోకి ప్రవేశించారు. అలాంటి వారిని బయటకు పంపించడానికి ఇప్పుడు మనం సుదీర్ఘమైన చట్టపరమైన ప్రక్రియను అనుసరించాల్సి వస్తోంది. ఇది అమెరికాకు అత్యంత చెడ్డ, ప్రమాదకరమైన రోజు" అని ట్రంప్ తన పోస్టులో ఆవేదన వ్యక్తం చేశారు.

వివరాల్లోకి వెళితే, 1798 నాటి 'ఏలియన్ ఎనిమీస్ యాక్ట్'ను ఉపయోగించి అమెరికాలో ఉంటున్న వెనెజులాకు చెందిన ఓ ముఠాను బహిష్కరించాలని ట్రంప్ గతంలో ప్రయత్నించారు. అయితే, ట్రంప్ చర్యలకు సుప్రీంకోర్టు అడ్డుకట్ట వేసింది. బహిష్కరణకు గురైనవారు దానిని చట్టబద్ధంగా సవాలు చేసేందుకు వారికి తగినంత సమయం ఇవ్వాలని న్యాయస్థానం తన తీర్పులో స్పష్టం చేసింది. ఈ తీర్పుపైనే ట్రంప్ తాజాగా తీవ్రంగా స్పందించారు.

# దేశంలో మొదటిసారిగా తడి చెత్త, పొడి చెత్త సేకరణను తెనాలి మున్సిపాలిటీ ప్రారంభించడం గర్వకారణం

గర్వకారణం అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర సంకల్పంలో భాగంగా ఈరోజు తెనాలిలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులతో కలిసి చేపట్టారు.

స్వర్ణాంధ్ర -స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉదయం 7 గంటలకు తెనాలి పట్టణం బుర్రిపాలెం రోడ్ లోని శివాజీ చౌక్ వద్ద నుండి బయలుదేరి రాముల వారి గుడి మీదుగా మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్ వరకు మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది చేపడుతున్న వివిధ పారిశుద్ధ్య కార్యక్రమాలను మంత్రి నాదెండ్ల పరిశీలించారు. అవ్వ తాత, అమ్మ ఎలా ఉన్నారు అంటూ మంత్రి ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు..

తెనాలి పట్టణం బండ్లమూడి వారి వీధి లో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి మంత్రి స్వయంగా సైడ్ కాలువలోని చెత్తను తొలగించారు. మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్ మరియు చెంచుపేటలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల వద్ద నుండి శ్రీ కొడాలి వీరయ్య మున్సిపల్ పార్క్ మీదుగా రావి టవర్స్ వరకు మున్సిపల్ సిబ్బంది చేపడుతున్న వివిధ పారిశుద్ధ్య కార్యక్రమాలను మంత్రి పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ, ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజల్లో పారిశుద్ధ్యంపై అవగాహన పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రజలు, ప్రభుత్వ భాగస్వామ్యంతో అందరం కలిసికట్టుగా చేసే స్వచ్ఛంద కార్యక్రమం అన్నారు

ప్రతి ఒక్కరూ బాధ్యతతో స్వచ్ఛంద కార్యక్రమంలో పాల్గొనాలి మంత్రి పిలుపునిచ్చారు. పారిశుద్ధ్య పై అవగాహన పెంచుకోవాలని... మన గ్రామం మన పట్టణం స్వచ్ఛంగా ఉంచుకునేలా ప్రతి ఒక్కరు ఈ డ్రైవ్ లో పాలుపంచుకోవాలన్నారు. అందరం కలిసికట్టుగా మన పట్టణాన్ని, మన నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుకోవాలన్నారు.

పట్టణంలోని డంపింగ్ యార్డ్ ను సంవత్సరాల నుంచి నిర్లక్ష్యంగా వదిలేశారని, దాన్ని అక్కడ నుంచి తరలించేందుకుగాను ప్రతిరోజు 75 నుంచి 95 మెట్రిక్ టన్నుల తడి పొడి చెత్త విడివిడిగా సేకరించి, తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు.ప్రభుత్వ అధికారులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలన్నారు.ప్రజల సమస్యలు తెలుసుకునే ఉద్దేశ్యంతో ప్రతి వారంలో ఒక్కో సచివాలయం పరిధిలో అధికారులు ఇంటింటికీ వెళ్లాలని, వారికి మార్గదర్శనం చేయాలని అధికారులకు మంత్రి ఆదేశించారు.

దోమలు, వీధి కుక్కల సమస్య లేకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గతంలో ఇంటి నిర్మాణం కోసం 50,000 నుంచి 3 లక్షల రూపాయలు ఇచ్చి ఇబ్బంది పడుతున్న లబ్ధిదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కాంట్రాక్టులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. ముంపు ప్రాంతాల్లో వర్షాకాలానికి ముందు చర్యలు తీసుకోవాలని, రోడ్ల నిర్మాణం సైడ్ కాలువలు నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు.

చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుందని వెల్లడించారు. స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం రోజు జరుపుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ఎంచుకుని నిర్వహిస్తామని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. మార్పు ఒక్క రోజు కోసం కాదని నిరంతరం ప్రక్రియలా కొనసాగాలన్నారు.

ఎక్కడికక్కడ ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి నాదెండ్ల సూచించారు. రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్ అనేది ఈ – వేస్ట్ కలెక్షన్ సెంటర్ల నినాదం కావాలని పిలుపునిచ్చారు.

# మాజీ మంత్రి కాకాణికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

న్యాయవాది ప్రేరణాసింగ్ అభ్యంతరం తెలిపారు.

ఆయన విచారణకు హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతున్నారని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఇప్పటికే ఆయనపై క్రిమినల్ కేసులు ఉన్నా.. ఎలాంటి కేసులూ లేవని పిటిషన్‌లో పేర్కొన్నట్లు తెలిపారు. ఎన్నికల అఫిడవిట్‌ను న్యాయమూర్తుల దృష్టికి ఆమె తెచ్చారు. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం తొలుత కాకాణి పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించింది. అయితే ఆయన తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే జోక్యం చేసుకుంటూ ఈ పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి అనుమతించాలని విజ్ఞప్తి చేయడంతో ధర్మాసనం దాన్ని 'డిస్మిస్డ్ యాజ్ విత్‌డ్రాన్'గా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

# తుర్కియేతో తెంచేసుకుందాం

**ఆ దేశ కంపెనీలతో సంబంధం వద్దు: వ్యాపారుల సమాఖ్య**

అఖిల భారత వ్యాపారుల సమాఖ్య (కెయిట్) సైతం ఆ రెండు దేశాలతో వాణిజ్య సంబంధాలను తెంచుకోవాలని నిర్ణయించింది. తుర్కియే, అజర్‌బైజాన్ వస్తువులపై దేశవ్యాప్త నిషేధం కూడా ఇందులో భాగమేనని తెలిపింది. ఆ రెండు దేశాల నుంచి మన ట్రేడర్లు ఎటువంటి దిగుమతులూ చేసుకోరని స్పష్టం చేసింది. భారత ఎగుమతిదార్లు, దిగుమతిదార్లు, వ్యాపార వర్గాలు సైతం ఆ రెండు దేశాల్లోని కంపెనీలతో ఎటువంటి సంబంధాలూ పెట్టుకోరని తెలిపింది. ఆ మేరకు ఒక మెమొరాండంను వాణిజ్య, పరిశ్రమల శాఖ, విదేశీ వ్యవహారాల శాఖకు సమర్పించనుంది. ఈ రెండు దేశాల్లో చిత్రీకరణ జరిపే భారతీయ సినిమాలనూ వ్యాపార వర్గాలు దూరం పెడతాయని.. అందువల్ల కార్పొరేట్ సంస్థలు అక్కడ ఎటువంటి సినిమాలూ తీయరాదని తెలిపాయి.

**తుర్కిష్ విమానాలు మనకొద్దు**

తుర్కిష్ ఎయిర్‌లైన్స్‌తో దేశీయ విమానయాన సంస్థ ఇండిగో కుదుర్చుకున్న లీజింగ్ ఒప్పందాన్ని నిలిపేయాలని భారత అధికార్లను ఎయిరిండియా కోరుతున్నట్లు సమాచారం. పాకిస్థాన్‌కు తుర్కియే మద్దతుగా నిలిచిన సమయంలో.. విమానయాన భద్రత – వ్యాపార పరంగా ఈ లీజు ప్రభావం చూపగలదని ఎయిరిండియా వివరించినట్లు రాయిటర్స్ తన కథనంలో పేర్కొంది. 2023లో కుదిరిన ఈ ఒప్పందం కింద దిల్లీ-ముంబయి-ఇస్తాంబుల్ మార్గంలో తుర్కిష్ ఎయిర్‌లైన్స్ రెండు విమానాలను, కొంత మంది సిబ్బందిని ఇస్తోంది. దీనివల్ల ఆ దేశ పర్యాటకానికి ఊతం లభిస్తోంది. ఈ పరిణామాలపై పౌర విమానయాన శాఖ, ఎయిరిండియా, తుర్కిష్ ఎయిర్‌లైన్స్ స్పందించలేదు.

2024-25 ఏప్రిల్- ఫిబ్రవరి మధ్య భారత్ నుంచి తుర్కియేకు ఎగుమతులు 5.2 బి.డాలర్లు (రూ.45,000 కోట్లు)గా ఉన్నాయి. మనదేశ మొత్తం ఎగుమతులు 437 బి.డాలర్లలో ఇవి 1.5 శాతానికి సమానం. ఇదేకాలంలో తుర్కియే నుంచి దిగుమతులు 2.84 బి.డాలర్లుగా ఉన్నాయి. మనదేశ మొత్తం దిగుమతులు 720 బి.డాలర్లలో ఇవి 0.5 శాతం.

2024-25 ఏప్రిల్-ఫిబ్రవరి మధ్య అజర్‌బైజాన్‌కు మన ఎగుమతులు 86.07 మి.డాలర్లు మాత్రమే. మన మొత్తం ఎగుమతుల్లో ఇవి 0.02 శాతానికి సమానం. అజర్‌బైజాన్ నుంచి 0.0002 శాతానికి సమానమైన 1.93 బి.డాలర్ల దిగుమతులు వచ్చాయి.

తుర్కియే మార్బుల్స్, యాపిళ్లు, బంగారం, సిమెంట్, రసాయనాలు, సహజ ముత్యాలు, ఉక్కు దిగుమతి చేసుకుంటున్నాం. అజర్‌బైజాన్ నుంచి రసాయనాలు, సుగంధ ద్రవ్యాలు, తోళ్లు దిగుమతి అవుతున్నాయి.

**సెలెబికి భారత్‌లో 10,000 మందికి పైగా సిబ్బంది**

ఇప్పటికే దేశంలోని ముంబయి, దిల్లీ, హైదరాబాద్, కోచి, కన్నూర్, బెంగళూరు, గోవా, అహ్మదాబాద్ విమానాశ్రయాల్లో బహుళ సేవలు అందిస్తున్న తుర్కియే కంపెనీ అనుబంధ సెలెబి ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్‌కు అనుమతులను భద్రతా కారణాలతో మనదేశం రద్దుచేసింది. ఈ కంపెనీకి మనదేశంలో 10,000 మందికి పైగా సిబ్బంది ఉన్నారు. ఇప్పుడు వీరి స్థానంలో ప్రభుత్వరంగ ఏఐ ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్, ఏఐశాట్స్, బర్డ్ వరల్డ్‌వైడ్ ఫ్లైట్ సర్వీసెస్, ఇండో థాయ్ ఎయిర్‌పోర్ట్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ వంటి సంస్థల సిబ్బంది కార్యకలాపాలు చూస్తున్నారు. ఇందుకోసం విమానాశ్రయాల పాసులను వారికి మంజూరు చేశారు కూడా.

# దివ్యాంగుల సర్టిఫికెట్ల జారీపై ఏపీ సర్కార్ కీలక నిర్ణయం

(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 17)

దివ్యాంగులకు గుర్తింపు కార్డులు అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఈ నేపథ్యంలో రాష్ట్రంలో దివ్యాంగులకు గుర్తింపు కార్డుల జారీకి అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు. అమరావతి వెలగపూడి సచివాలయంలో శుక్రవారం దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమంపై సంబంధిత అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సదరం సర్టిఫికెట్లు, పీఎంజేఏవై వందన వయోవృద్ధుల హెల్త్ స్కీమ్‌పై మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.... గ్రామ సచివాలయాలు, మీసేవ కేంద్రాలతో పాటు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సదరం స్లాట్ బుకింగ్‌కు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్లాట్ బుకింగ్ చేసుకున్న రోజు నుంచి నెల రోజుల లోపు సదరం సర్టిఫికెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సుదూర ప్రాంతాలు, గిరిజన తండాల నుంచి వచ్చే దివ్యాంగులకు ఇబ్బందులు లేకుండా సదరం క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు.దివ్యాంగులకు గుర్తింపు కార్డులు అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఈ గుర్తింపు కార్డులో అంగవైకల్య శాతం, దివ్యాంగుల వివరాలు ఉంటాయన్నారు. గుర్తింపు కార్డులు తయారీ, జారీ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. 70 ఏళు దాటిన ప్రతి ఒక్కరికీ పీఎంజేఏవై వందన స్కీమ్ ద్వారా రూ.5 లక్షల వరకూ ఉచిత వైద్యం అందిస్తామని మంత్రి తెలిపారు.

# ఆరుగురికి మహిళా పోలీసులుగా కారుణ్య నియామక పత్రాలు అందజేత

**జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 17)




ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో పని చేస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులలో ఆరుగురికి మహిళా పోలీసులుగా శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఏ ఆర్ దామోదర్ నియామక పత్రాలు అందజేశారు. ఏపీఎస్‌ఆర్టీసీలో విధులు నిర్వహిస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులలో జె పంగులూరు మండలం, జాగర్లమూడి వారి పాలెం గ్రామానికి చెందిన బురగా కావ్యకి పెద్ద అంబడిపూడి సచివాలయం, వినుకొండ మండలానికి చెందిన ఉప్పలపాటి అనురాధకి దేకనకొండ సచివాలయం, కొండేపి మండలం, కె ఉప్పలపాడు గ్రామానికి చెందిన పూసపాటి అమృతకి పెద్ద కందులుగుంట సచివాలయం, సింగరాయకొండ మండలం, ఆవులవారి పాలెం చెందిన నామ పద్మావతికి ఉప్పలదిన్నె సచివాలయం, కొత్తపట్నం మండలానికి చెందిన కరేడు స్రవంతికి తాళ్లూరు 2 సచివాలయం, చీమకుర్తికి చెందిన గుంటూరి రమణకి పల్లమల్లి సచివాలయలలో మహిళా పోలీసులుగా కారుణ్య నియామకాలు కింద ఖాళీ ఆధారంగా పోస్టింగ్లు కేటాయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారికి మహిళా పోలీస్ ఉద్యోగ విధివిధానాల గురించి అవగాహన కల్పించి, గ్రామా, వార్డ్ సచివాలయాల పరిధిలో జరిగే శాంతి భద్రతల పరిరక్షణ, నేరాలు నియంత్రణ, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు, ఇతర విషయాలకు సంబంధించి సమాచారం సేకరణలో ప్రముఖ పాత్ర పోషించాలని, మెరుగైన రీతిలో ప్రజలకు సేవలను కొనసాగించడానికి అంకితభావంతో కష్టపడి పనిచేయాలని, పాఠశాలలు, కళాశాలలోని విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, ప్రజలకు రోడ్డు భద్రత నియమాలు గురించి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో పోలీసులకు వారి వంతు సహాయ సహకారాలు అందిచాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఒ ఏవో రామ్మోహన్‌రావు, డిపిఒ సిబ్బంది యు రామకృష్ణ పాల్గొన్నారు.




# ట్రిబుల్ ఐటీ విద్యార్థులను ఇతర ప్రాంతాలకు తరలించొద్దు

**ఈ ఏడాదైనా సొంత భవనం నిర్మించడానికి ప్రభుత్వ సిద్ధపడాలి**
**ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా కమిటీ**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 17)




2016లో ప్రకాశం జిల్లాకు కేటాయించిన ట్రిపుల్ ఐటి పేరుకు ప్రకటించారు తప్పా సొంత భవన నిర్మాణం మాత్రం చేయలేదు. 10ఏళ్లుగా ట్రిపుల్ ఐటి కి శాశ్వత భవనం నిర్మించని కారణంగా విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా శాశ్వత భవనం నిర్మించాలనే ఆలోచన ప్రభుత్వానికి లేకపోవడాన్ని ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా కమిటిగా ఖండిస్తున్నామన్నారు.

**ట్రిపుల్ ఐటి చదవాలంటే**
**మూడు ప్రాంతాలు మారాల్సిందే**

ట్రిపుల్ ఐటి పేరుకు ప్రకాశం జిల్లాకు చెందినది అయినా మొదట సంవత్సరం ఇడుపులపాయలో చదవాలి తర్వాత రెండేళు రావ్ అండ్ నాయుడులో చదవాలి, చివరి 3సంవత్సరాలు యస్.యస్.యన్ లో చదవాలి ఇలాంటి వింత పరిస్థితి ట్రిపుల్ ఐటి చదువుకు రావడం దురదృష్టకరమన్నారు. 2016 ఒంగోలుతో పాటు శ్రీకాకుళం జిల్లాకు కేటాయించిన ట్రిపుల్ ఐటి భవనం నిర్మాణం పూర్తయి కొనసాగుతుంది. కడప జిల్లా ఇడుపులపాయ లో ఒంగోలు విద్యార్థులను చులకనగా చూస్తూ గొడవలు పడ్డ సంఘటనలు వున్నాయి. అయినా గత్యంతరం లేక అక్కడే వుండాల్సి వస్తుంది. రావ్ అండ్ నాయుడు కాలేజీలో సౌకర్యాలు లేవని, శుభ్రత లేవని, నీళ్ళ సమస్య ఉందని, ఎలుకలు కోరుకుతున్నాయని విద్యార్థులు బయటకు వచ్చి ఆందోళన చేసిన ఘటనలు వున్నాయి. సొంత భవనం నిర్మించాలనే ఆలోచన కాకుండా అద్దెలు తగ్గించుకోవడానికి ఇతర ప్రాంతాల్లో ట్రిపుల్ ఐటి లకు విద్యార్థులను తరలించాలనే ఆలోచన చేస్తున్నట్లు వార్తా కథనాలు వస్తున్నాయి. దీంతో ప్రభుత్వ నిర్ణయాలకు విద్యార్థులు బెంబేలెత్తుతున్నారు. ట్రిపుల్ ఐటి కి తక్షణమే స్థలం కేటాయించి శాశ్వత భవనం నిర్మాణం ప్రారంభించాలన్నారు. అద్దె భారం తగ్గించుకోవడానికి ఒంగోలు విద్యార్థులను ఇతర ట్రిపుల్ ఐటీలకు తరలించవద్దన్నారు. ఈ పాటికే వున్న క్యాంపస్‌లో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని సరిపడినంత నియమించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

## మాలకొండ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న చీరాల ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 17)

కందుకూరు నియోజకవర్గంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో చీరాల ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు వారికి సాదర స్వాగతం పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కొనకనమిట్ల మండలానికి చెందిన తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి పాల్గొన్నారు.

# మనసున్న పోలీస్ ఆఫీసర్

## ధైర్య సాహసాలకు పెట్టింది పేరు
## యర్రగొండపాలెం సీఐ సిహెచ్ ప్రభాకర్‌రావు










(షణ్ముఖ వెలుగు, మార్కాపురం డివిజన్ ఇన్‌ఛార్జి, మే 17)

మనస్సున్న పోలీస్ ఆఫీసర్ ధైర్య సాహసాలకు పెట్టింది పేరు. ప్రజల హక్కుల రక్షకుడిగా న్యాయానికి నిలువెత్తు రూపంగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన నిబద్ధత గల అధికారి, ఆయనే యర్రగొండపాలెం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సిహెచ్ ప్రభాకర్‌రావు, పోలీస్ అంటే భయం అనే ఊహను. చెరిపేసి, పోలీస్ అంటే భరోసా అనే భావనను ప్రజల మనస్సుల్లో నాటిన ఓ నిజమైన సేవాధారుడు యర్రగొండపాలెం సిఐ ప్రభాకర్ రావు యర్రగొండపాలెం సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాల్లో ప్రజలకు ఓ ధైర్యంగా నిలిచారు. ఆయన బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సర్కిల్ పరిధిలో నైతిక పోలిసింగ్కు, ప్రజా సంక్షేమానికి కొత్త నిర్వచనం దొరికినట్లయింది.

**ప్రజల మధ్య నుంచే పాలన...**

సాధారణంగా పోలీస్ స్టేషన్ అంటే ప్రజలకు కొంత భయం, దూరంగా ఉండాలనిపించే వాతావరణం, కానీ ప్రభాకర్ రావు ఆ వాతావరణాన్ని పూర్తిగా మార్చారు. సామాన్య ప్రజలను సాహసంగా స్టేషన్ కు ఆహ్వానిస్తూ వారితో ముఖాముఖిగా మాట్లాడుతూ వారి సమస్యలు స్వయంగా విని వెంటనే పరిష్కార మార్గాలు సూచిస్తూ పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజలలో నమ్మకాన్ని పెంచారు.

**బ్రోకర్ వ్యవస్థకు చెక్.. నేరాలపై పట్టు**

ఆయన అధికారిగా యర్రగొండపాలెంలో బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటగా బ్రోకర్ వ్యవస్థ నిర్మూలన పడింది. పోలీస్ స్టేషన్లలో మధ్యవర్తులు లేకుండానే ప్రజల సమస్యలు నేరుగా పరిష్కారమవుతుండడంతో ప్రజలలో పోలీసుల పట్ల గౌరవం పెరిగింది. రాత్రివేళల్లో పోలీస్ గస్తీలను పెంచి దొంగతనాలు, దోపిడీలకు చుక్కెదురయ్యేలా చేశారు. నాలుగు మండలాల పరిధిలో నేర చరిత్ర గల వ్యక్తులపై నిఘా పెంచి అపరాధాల దారులనే మూసేశారు.

**రాజకీయాలకు దూరంగా.. న్యాయానికి దగ్గరగా**

సిఐ ప్రభాకర్ రావు ఎప్పటికీ సూటిగా, న్యాయబద్ధంగా వ్యవహరించడమే కాకుండా రాజకీయాల ప్రభావానికి ఎట్టి పరిస్థితుల్లో లోనవ్వరు. అందుకే ప్రజలు, ప్రజాప్రతినిధులు కూడా ఆయన్ను నిష్పక్షపాత పోలీస్ అధికారి అని కీర్తిస్తున్నారు. ఎవరైనా తప్పు చేస్తే, అది ఎవరో సంబంధం లేకుండా చర్య తీసుకుంటారు అనే అభిప్రాయం ప్రజలలో బలంగా ఉంది.

**ట్రాఫిక్ మార్గదర్శకుడు**

ప్రజల ప్రాణాలు విలువైనవని గుర్తించిన ప్రభాకర్ రావు ఆటో డ్రైవర్లు, ప్రైవేట్ వాహనదారులకు తరచూ అవగాహన కల్పిస్తూ, ప్రమాదాలను నివారించే చర్యలు తీసుకుంటున్నారు. ట్రాఫిక్ నిబంధనలపై వారిని మరింత శిక్షణనిచ్చే కార్యక్రమాలు చేపట్టి, రోడ్డుపై ప్రజలకు భద్రత కల్పించే విధానాన్ని బలోపేతం చేశారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు విశేషంగా కృషి చేశారు.

**మానవతా విలువలకు నిలువెత్తు నిదర్శనం...**

ఒక్కో సమస్యను వ్యక్తిగతంగా పరిశీలించి పరిష్కారానికి నిజమైన దారులు చూపిస్తూ తనలోని మానవత్వాన్ని పోలీస్ విధుల్లో చొప్పించగలిగిన అపురూప వ్యక్తిత్వం ప్రభాకర్ రావు సొంతం. చల్లని పలకరింపు, గంభీరమైన న్యాయబద్ధత రెండూ కలబోసిన విధానంలో ఆయన తత్వం కనిపిస్తోంది.

**ప్రజల గుండెల్లో నిలిచిపోయే అధికారి...**

ప్రస్తుతం యర్రగొండపాలెంలో ఎవరినైనా అడిగితే మా సీఐ అంటే గర్వంగా ఉంది. ఆయన ఉండడం మా అదృష్టం అని తడుముకోకుండా అంటున్నారు. రాజకీయంగా ఎటువంటి భేదాలు లేకుండా అన్ని పార్టీల ప్రజా నాయకులు ఆయన సేవలను మెచ్చుకుంటున్నారు. ఆయన విధులు ముగిశాక కూడా ఆయన పేరు ఓ ఆదర్శ పోలీస్ అధికిరిగా చిరస్థాయిగా నిలుస్తుందని నిశ్చయం.

**సమాజానికి కావాల్సింది ఇలాంటి నాయకత్వమే...**

ప్రభాకర్‌రావు సేవల పట్ల కృతజ్ఞతగా ప్రజలు ఒక వాక్యం అంటున్నారు. అధికార చిహ్నాల కంటే ప్రజల గుండెల్లో స్థానం సంపాదించడమే నిజమైన గెలుపు ఇలాంటి ధైర్యవంతులపై వెలుగు పడే విధంగా ప్రభుత్వ, పోలీస్ శాఖలు ప్రోత్సహిస్తేనే మన సమాజంలో న్యాయం, మానవతా విలువలు పెరిగిపోతాయి, సిఐ సిహెచ్ ప్రభాకర్‌రావు ప్రజలకు రక్షకుడే కాదు, ఆశాజ్యోతి కూడా అని కొనియాడుతున్నారు.

## వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 17)

వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు ఆరోగ్యపరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేటులో ఏర్పాటుచేసిన చలివేంద్రం, వైద్య శిబిరాన్ని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, డిఆర్ఓ బి చిన ఓబులేసులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎండలు పెరుగుతున్నందున వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రభుత్వం కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. అత్యవసరమైతే తప్ప ఎండ వేళల్లో బయటకు రావద్దని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ (తరువాయి 4లో...)

## వేసవి కాలంలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 17)

వేసవి కాలంలో వడ దెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించేలా బీట్ ద హీట్ అనే అంశంతో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు.

శనివారం ఉదయం కొత్తపట్నం మండలం, అల్లూరు గ్రామంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొన్నారు. తొలుత అల్లూరులో ఏర్పాటు చేసిన చలివేంద్రంను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి వర్మీ కంపోస్ట్ తొట్టెలను, కేంద్రం పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి రోజు డోర్ టు డోర్ చెత్త సేకరణ కార్యక్రమం ఏ విధంగా జరుగుచున్నది, ఎంతమంది సిబ్బంది వున్నారు, సేకరించిన చెత్తను ఏ విధంగా తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేస్తున్నారు. తదితర వివరాలను పంచాయతీ కార్యదర్శి జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా క్లాప్ మిత్రలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నెలకు ఎంత జీతం ఇస్తున్నారు. హెల్త్ కార్డ్స్, ఇన్సూరెన్స్ ఉందా లేదా అని వివరాలు అడిగి తెలుసు కున్నారు. గ్రామంలో చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, (తరువాయి 4లో...)

## వైసీపీ పై బురద చల్లేందుకే మద్యం స్కాం ఆరోపణలు

**మద్యం స్కాంతో మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, మాజీ ప్రభుత్వ అధికారి కృష్ణమోహన్‌రెడ్డిలకు ఏం సంబంధం**

**అవినీతి రహితంగా ప్రభుత్వం ఆధ్వర్యంలోనే వైసిపి హయాంలో మద్యం అమ్మకాలు**

**ప్రైవేటుకు అప్పగించి ప్రతి గ్రామాన్ని మద్యం షాపులుగా మార్చిన చంద్రబాబు**

**మీడియా సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ధ్వజం**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 17)

మద్యం స్కాం పేరుతో గత వైసిపి ప్రభుత్వం పై కూటమి ప్రభుత్వం బురదజల్లేందుకు ప్రయత్నిస్తుందని వైసీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఒంగోలులోని వైసీపీ జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో బూచేపల్లి మాట్లాడుతూ మద్యంతో ఎటువంటి సంబంధం లేని మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, మాజీ ప్రభుత్వాధికారి కృష్ణమోహన్‌రెడ్డిల అరెస్టులను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేస్తున్న వారి పై కక్ష పూరిత రాజకీయాలతో చేస్తున్న దాడిగా తాము ఈ ఘటనను చూస్తామన్నారు. తప్పుడు కేసులు పెట్టి, తప్పుడు సాక్షాలు, వాంగ్మూలాలు సృష్టిస్తున్నారన్నారు. చంద్రబాబు తీసుకు వచ్చిన తప్పుడు సాంప్రదాయాలు రాష్ట్రానికి చేటు అన్నారు. గత ప్రభుత్వ హయాం కాలంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో మద్యం దుకాణాలు పారదర్శకంగా నిర్వహించామన్నారు. మద్యాన్ని ప్రజలకు దూరం చేసేందుకు అదికా రేట్లకు విక్రయించడమే కాకుండా, బెల్ట్ షాపులు లేకుండా, సమయపాలన పాటించామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో మద్యం ఏరులైపోతున్నాయి అన్నారు. మద్యం మొత్తాన్ని ప్రైవేటు వారికి అప్పగించారన్నారు. ఎమ్మార్పీ ధరల కన్నా అధిక ధరలకు విక్రయాలు చేస్తున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రతి పల్లెను మద్యం షాపులు గా మార్చారు అన్నారు. సంపద సృష్టి అంటే పేదల రక్త మాంసాలను పిండటమా అని ప్రశ్నించారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి జూపూడి ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన సాగుతుందన్నారు. రెడ్‌బుక్‌లో పేర్లు ఎందుకు రాశారో కోర్టులో సమాధానం చెప్పాల్సిన సమయం కూటమి ప్రభుత్వానికి ఆసన్నమైంది అన్నారు. వైసీపీ పార్టీ నాయకుల పై తప్పుడు కేసులు బనాయిస్తూ, సాక్ష్యాలు చెబుతున్న ప్రభుత్వ (తరువాయి 4లో...)



# వేసవి కాలంలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి












పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో జిల్లా కలెక్టర్ మొక్కను నాటారు. అనంతరం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన పశువుల నీటి తొట్టెను ఏర్పాటు చేసిన కంపోస్ట్ పిట్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం గ్రామంలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెలా మూడవ శనివారం ఒక్కొక్క నెల ఒక్కొక్క థీమ్‌తో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీట్ ద హీట్ అనే అంశంతో శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్నీ గ్రామాల్లో, పట్టణాల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వేసవి కాలంలో వేడి గాలులు వలన ఎవరు వడదెబ్బకు గురి కారాదనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ బీట్ ద హీట్ అనే అంశంతో స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వేసవిలో హీట్ స్టోక్ తగలకుండా ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోవాలన్న విషయాల పై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుచున్నదన్నారు. వైద్యులు సూచించిన విధంగా వేసవిలో హీట్ స్టోక్ తగలకుండా అవసరమైన ముందస్తు చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేసవి ఉష్ణోగ్రతలు తగ్గించేందుకు, ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా నాటి సంరక్షించాలని, అలాగే మహిళలందరూ చిన్న చిన్న మొక్కలతో రూఫ్ టాప్ గార్డెన్లను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రముఖ రద్దీ కూడళ్లలో నీడ సౌకర్యం కోసం షెడ్స్ ఏర్పాటుచేసుకోవాలని, బిల్డింగ్‌లపై చల్లదానికి కూల్ వైట్ పెయింటింగ్ చేసుకోవడం, చలివేంద్రాల ఏర్పాటు చేయడం పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంటలు ఏర్పాటుచేయడం, మొక్కలు నాటడం వంటి ఉష్ణోగ్రతను తగ్గించే కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుచున్నదని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వృద్ధులు, పిల్లలు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేస్తున్న కార్మికుల కోసం వైద్యశిబిరాలు ఏర్పాటుచేయడం జరుగుచున్నదని, ప్రజలు ఈ మెడికల్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి గ్రామాన్ని పరిశుభ్రత కలిగిన గ్రామంగా తీర్చిదిద్దేలా డోర్ టు డోర్ చెత్త సేకరణ కార్యక్రమం పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో సేకరించిన చెత్తను చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు తరలించి చెత్తను ఎరువుగా మార్చడానికి చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. మండలంలో ఒక గ్రామాన్ని మోడల్ గ్రామంగా ఎంపిక చేసి విజువల్ క్లీన్ విలేజ్ గా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని, అల్లూరు గ్రామాన్ని కూడా విజువల్ క్లీన్ విలేజ్ గా తీర్చి దిద్దేలా గ్రామస్థులు కృషి చేయాలన్నారు. ఈ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద అనేక పనులు చేపట్టడం జరుగుచున్నదని కలెక్టర్ తెలిపారు. ఈ గ్రామంలో ఉన్న నీటి వనరులను పటిష్టంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవడంతో గ్రామంలో ఉన్న చెరువులను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎల్. అంజిరెడ్డి, ఎంపిటిసి శాంతారావు, వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ఉద్దేశ్యాన్ని , ఆయా శాఖల ద్వారా క్షేత్ర స్థాయిలో జరుగుచున్న కార్యక్రమాల వివరాలను వివరించారు. అనంతరం, స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంకు సంబంధించిన ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నంబూరు సూర్య నారాయణ, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకట నాయుడు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, తహసీల్దార్ మధుసూదన్ రావు, ఎంపిడిఓ క్రిష్ణ, ఈఓ ఆర్డి, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి

జంక్షన్లో ద్విచక్ర వాహనాలు ఆగినప్పుడు ప్రజలు ఎండ వేడిమికి గురి కాకుండా షేడ్ నెట్స్ ఏర్పాటు చేశామన్నారు. వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. డీహైడ్రేషన్ కు గురికాకుండా చూసుకోవాలని, గాలి ఆడే దుస్తులు ధరించాలని సూచించారు. కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో డిఆర్ఓ రక్తపోటు, మధుమేహ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ లోని వివిధ సెక్షన్ల సూపరింటెంట్లు, ఉద్యోగులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

## వైసీపీ పై బురద చల్లేందుకే మద్యం స్కాం ఆరోపణలు



అధికారులకు రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. వైసీపీని అప్రతిష్ట పాలు చేసేందుకే చంద్రబాబు నాయుడు అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు పై లిక్కర్ స్కాం కుంభకోణం పై ఇప్పటికీ కోర్టులో ఒక కేసు ఉందని గుర్తు చేశారు. రానున్న కాలంలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపడతామని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసీపీ ఒంగోలు నియోజక వర్గం ఇంచార్జ్ చుండూరి రవిబాబు, నాయకులు మన్నం శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రాంగణంలో చలివేంద్రం ప్రారంభం



(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, మే 17)

మండలంలోని త్రిపురాంతకం గ్రామ పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల మూడో శనివారం నిర్వహించి ప్రధాన భూమిక అయిన బీట్ ద హీట్‌లో భాగంగా గ్రామ పంచాయతీ నందలి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం నందు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎండ తీవ్రతను తట్టుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు తెలిపారు .అదేవిధంగా మనమిత్ర ప్రచార స్టాండ్ ప్రదర్శించి ప్రజల చేతిలో ప్రభుత్వ సేవలు అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ కుమార్, తహసీల్దార్ జి శ్రీనివాస్, పి రామసుబ్బయ్య ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని ప్లాస్టిక్ రహితంగా మారుద్దాం

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మే 17)

పట్టణంలోని గడియార స్తంభం సెంటర్ వద్ద శనివారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ పార్క్ వద్ద ఎమ్మెల్యే తొలుత మొక్కలు నాటారు. అనంతరం భారత జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం పక్షుల కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్టేలలో నీరు పోశారు. అనంతరం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం గడియార స్తంభం సెంటర్ నుండి దోర్నాల బస్టాండ్ వరకు స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ దూరంగా ఉండాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు, మున్సిపల్ అధికారులు, మెప్మా ఆర్పీలు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.






## అమరులైన విప్లవ వీరులకు ఘన నివాళి



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, మే 17)

శతజయంతి ఉత్సవాల్లో భాగంగా అమరులైన విప్లవ వీరులకు ఘనంగా నివాళులర్పించారు. శనివారం మహిళా మండలి అధ్యక్షురాలు గోరంట్ల మల్లేశ్వరి 8వ వర్ధంతి సందర్భంగా స్థానిక యర్రగొండపాలెంలోని సీనియర్ జర్నలిస్టు జీపీ వెంకటేశ్వర్లు నివాసంలో సంతాప సభ నిర్వహించారు. సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు జీపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే కమ్యూనిస్టు పార్టీలో చేరి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. మహిళా మండలి అధ్యక్షురాలిగా ఎన్నో సేవలు అందించారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి.గురునాథం మాట్లాడుతూ అక్షర ప్రకాశం కార్యక్రమాలలో పాల్గొని నిరక్ష రాశులను, అక్షరాస్యులుగా మార్చేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని మహిళలను చైతన్యవంతులుగా చేశారు. మద్య నిషేధం నివారించేందుకు ఉద్యమాలలో పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తల పట్ల వినయవిదేయలతో గృహిణి గా ఎంతోమందికి తమ ఇంటికి వచ్చిన తవారికి భోజనం పెట్టి ఆకలి తీర్చారు. అనంతరం ప్రభుత్వ ఉద్యోగిగా చేరి ఎంతోమందికి వైద్య సేవలు అందించారు. తను పని చేసిన పలుచోట్ల ప్రజల చేత మంచి పేరు పొందారు. ఆమె సేవలు నియోజకవర్గ పార్టీ సభ్యులు కొనియాడారు. క్యాన్సర్ వ్యాధితో చనిపోవటం పట్ల పార్టీ కి, కుటుంబానికి తీరని లోటని అన్నారు. ముందుగా ఆమె చిత్రపటానికి బంధువులు, పార్టీ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. యర్రగొండపాలెంలో విశేష సేవలు అందించి అమరులైన బొట్లపల్లి ఇబ్రహీం, కొర్రపోలు పోలయ్య, నక్కా గాలెయ్య, గుర్రం చిన్న వెంకట స్వామి, గాలి సుబ్బారాయుడు, తాడి నాసరయ్య, యరజర్ల సాంబయ్య వారి సేవలను గుర్తు చేసుకొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, యర్రగొండపాలెం మండల కార్యదర్శి సాంబశివరావు, వైసీపీ సీనియర్ నాయకులు కె.జానకి రఘు, కె.కోటిరెడ్డి, ఆకుల నారాయణ, బంకా శ్రీనివాసరావు, పిడికిటి వెంకటనారాయణ, గుంటూరు శ్రీను, పి తిరుమలయ్య, నక్కా తిరుపతయ్య, బిందు మిత్రులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లి తిరుపాలు చిత్రపటానికి నివాళులర్పించిన సోమిరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 17)

వెంకటాచలం మండలం రామదాసుకండ్రిగ పంచాయతీ నాయుడుపాళెంలో టీడీపీ కార్యకర్త మల్లి తిరుపాలు చిత్రపటానికి నివాళులర్పించారు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. తెలుగుదేశం పార్టీ అంకితభావంతో పనిచేసే కార్యకర్తను కోల్పోయిందన్నారు. తిరుపాలు ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబసభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామని సోమిరెడ్డి తెలిపారు.

# 16వ రోజు కార్యక్రమానికి 81 మంది విద్యార్థులు హాజరు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 17)

జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలులో ఈ నెల 17వ తేదీ శనివారం ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ ఆధీనంలో గత నెల 28వ తేదీ నుంచి 06.06.2025 వరకు జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా 16 వ రోజు కార్యక్రమాలకు 81 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారు. అనంతరం టి శ్రీనివాసరావు యోగా క్లాస్‌లో పిల్లల శారీరక ఆరోగ్యంకు వివిధ రకాలైన ఆసనాలు వేసి చేయించారు. అనంతరం కాలురి కాశీ విశ్వనాథ్ పిల్లలతో పిరమిడ్ ధ్యానం చేయించారు. అనంతరం వి వెంకయ్య మాస్టర్ స్పోకెన్ ఇంగ్లీష క్లాస్‌లో వర్డ్, సెంటెన్స్, పదాల గురించి బోధించటం జరిగింది. అనంతరం రామకృష్ణప్రసాద్ పిల్లలతో పుస్తక పఠనం చేయించి, కథలు చెప్పటం, కథలు చెప్పించడం చేశారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరంలో నగర పాలక సంస్థ ఒంగోలు , జిల్లా కేంద్ర గ్రంథాలయం సంయుక్త ఆధ్వర్యంలో ప్రకృతి పై విద్యార్థులకు డ్రాయింగ్ పోటీ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ కె. వెంకటేశ్వర రావు , అసిస్టెంట్ కమీషనర్ కొండయ్య పాల్గొన్నారు. వేసవి శిక్షణా శిబిరంలో ముందుగా అందరితో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. పిల్లలకు డ్రాయింగ్,పుస్తక పఠనం మరియు స్పోకెన్ ఇంగ్లీష్ మొదలగు అంశములపైన స్టెప్ డిపార్ట్మెంట్ , సీఈవో పువ్వాడ శ్రీమన్నారాయణ, శిక్షణ ఇచ్చారు. డ్రాయింగ్ పోటీలో గెలుపొందిన విజేతలకు నగర పాలక సంస్థ కమీషనర్ ఒంగోలు వారు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వేసవి ఉష్ణోగ్రతలను తట్టుకునేందుకు ప్రతి ఇంటి ముందు చెట్లు నాటించాలని, మీరు నీరు నిలువ చేసేందుకు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని, వ్యర్థాల నిర్వహణను ప్రోత్సహించటం ద్వారా పరిశుభ్రమైన , స్థిరమైన స్థిరమైన ఆంధ్రప్రదేశ్ ను సృష్టించటం దీని లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది, నగరపాలక సంస్థ సిబ్బంది,స్టెప్ డిపార్ట్మెంట్ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతకు గురికాకుండా జాగ్రత్తలు పాటిద్దాం

### తహసీల్దార్ వి పుల్లారావు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 17)

స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలో యల్లమంద టీ స్టాల్ దగ్గర శనివారం తహసీల్దార్ వి పుల్లారావు మండల ప్రజలతో మాట్లాడుతూ ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తెలుపు రంగు గల పలుచటి కాటన్ వస్త్రాలు ధరించాలని, నెత్తికి టోపీ లేదా రూమాలు కట్టుకోవాలని, ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోస్ కలిపిన నీటిని తాగాలన్నారు. వడదెబ్బకు గురైన వారిని నీడగా ఉన్న చల్లటి ప్రాంతానికి వెంటనే చేర్చాలని వారికి తడి గుడ్డతో శరీరం అంతా రుద్దుతూ ఉండాలని, ఐస్ నీటిలో బట్టను ముంచి శరీరం అంతా తుడవ వలెనని, మంచినీళ్లు ఎక్కువసార్లు తాగాలని, ఇంటి నుంచి బయటకు వెళ్ళకముందు ఒక గ్లాసు మంచినీరు తాగాలని, ఎండలో నుంచి వచ్చిన వెంటనే చల్లని నిమ్మరసం గాని, కొబ్బరి నీరు లేదా చల్లని నీరు తాగాలని, తీవ్రమైన ఎండలో బయటకు వెళ్ళినప్పుడు తల తిరుగుట మొదలైన ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడితే దగ్గర్లో ఉన్న వైద్యుని సంప్రదించి ప్రాథమిక చికిత్స పొంది వడదెబ్బ భారీన పడకుండా కాపాడుకోవాలని, సూర్య కిరణాలకు, వేడి గాలికి గురికాకూడదు, వేడిగా ఉన్న సూర్యకాంతిలో గొడుగు లేకుండా తిరగరాదని, ఎండలో బయట నుంచి వచ్చిన వెంటనే తీపి పదార్థములు మరియు తేనే తీసుకోకూడదని వారు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు పవన్ కుమార్, నాయుడు, శివకుమార్, పల్లపోతి వెంకట్రావు, చీడిపోతూ చిన్న, వెంకటరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ పేరయ్య, తాటి యల్లమంద , మాదాల ప్రసాద్ , తహసీలార్ కార్యాలయం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## నృసింహ సేవలో ఎమ్మెల్యే ఇంటూరి కుటుంబం

### భక్తులకు అందుతున్న సౌకర్యాల పై స్వయంగా పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 17)

మాలకొండ శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి జయంతి ఉత్సవాలు సందర్భంగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వారి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. రాష్ట్రంలోని ప్రజలు, నియోజకవర్గంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని కోరుకున్నారు. వేకువజామున దర్శన భాగ్యం అనంతరం భక్తులకు అందుతున్న సౌకర్యాలపై ఆయనే స్వయంగా పరిశీలించారు. భక్తుల సౌకర్యాలు ఏర్పాట్ల విషయంలో అధికారులు అశ్రద్ధ వహించవద్దని సూచించారు. సాంప్రదాయిక దుస్తుల్లో భక్తులను పలకరిస్తూ ఎమ్మెల్యే ఇంటూరి ప్రత్యేక ఆకర్షణగా కనిపించారు. జయంతి ఉత్సవాలు సందర్భంగా చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అల్పాహార శాల వద్ద భక్తులకు ఏర్పాటు చేసిన పలహారాన్ని ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి వితరణ చేశారు.









## మెడికల్ క్యాంపు ప్రారంభించిన మేయర్ గంగాడ సుజాత

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 17)

ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేప్పట్టిన "స్వర్ణాంధ్ర - స్వచంద్ర కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగరంలో చేప్పట్టిన పలు కార్యక్రమములో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ వెంకటేశ్వరరావు, మేయర్ గంగాడ సుజాతలు పాల్గొన్నారు. ఈ నెల "బీట్ ది హీట్" థీమ్ లో భాగముగా మన ఒంగోలు నగరంలోని కర్నూల్ రోడ్డులోని కూలీల దగ్గర వారికోసం నగరపాలక సంస్థ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు ని నగర మేయర్ గంగాడ సుజాతతో కలిసి కమీషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఇక్కడికి రోజు సుమారు 500 నుంచి 600 మంది పలు ప్రాంతాలనుంచి కూలీలు రోజు వారి పనుల కోసం ఇక్కడకు వస్తారు అని, వారి కోసం ఇక్కడ మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేసి వారికి జరుగుతోంది. షుగర్, బీపీ వంటి పరీక్షలు చేసి, వారికీ అవసరము ఐన మందులను ఉచితముగా ఇవ్వటం అని తెలిపారు. అనంతరం మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ, ఇక్కడ ఈ రోజు ప్రారంభించిన మెడికల్ క్యాంపు ను సద్వినియోగము చేసుకోవాలన్నారు. అలానే ప్రతి ఒక్కరు కూడా ఈ వేసవి ఎండలో పనిచేస్తునపుడు తొందరగా డీ హైడ్రాషన్ అవకుండా ఉండేందుకు వోఆర్ఎస్ లాంటి పానీయములు తాగాలి అని తెలిపారు. అనంతరం అక్కడ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను మేయర్ , కమీషనర్ ఉచితముగా పంపిణీ చేశారు. కలెక్టరేట్ వద్ద కూడలి వద్ద గల ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర ఏర్పాటు చేసిన వాహనదారుల కోసం ఏర్పాటు చేసిన షేడ్ ని మేయర్ ప్రారంభించారు. అలానే ఒంగోలు నగరపాలక ఆవరణలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను పరిశీలించారు. అలానే ఒంగోలు గ్రంధాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణ క్యాంపులో ఉన్న విద్యార్థులకు బీట్ ది హీట్ థీమ్ మీద డ్రాయింగ్ కంపెటేషన్స్ నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమమంలో మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ వైష్ణవి , అసిస్టెంట్ కమీషనర్ కొండయ్య, , సానిటరీ సూపెర్వైజర్ పిచ్చయ్య , బాబి , సానిటరీ ఇన్స్పెక్టర్లు , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.











## 19న జరిగే కొండేపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలి

### సాంబశివరావు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 17)

సోమవారం 19వ తేదీన కొండపిలో శ్రీ సాయి సీతారామ కళ్యాణ మండపంలో జరిగే తెలుగుదేశం పార్టీ కొండపి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి మరియు రాష్ట్ర మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొంటారని కావున మండలంలోని టిడిపి నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## నీటి వనరులను రక్షించడం మనందరి కర్తవ్యం

### కిట్స్‌లో "నీరు-మీరు" కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహణ







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మే 17)

పట్టణంలోని కృష్ణ చైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ నందు "నీరు-మీరు" పేరుతో నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని ఈరోజు ఉదయం కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరికీ నీటి విలువ అర్థమయ్యేలా చేయడం అవసరం. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో బాధ్యతా భావం పెరుగుతుంది. నీటి వనరులను రక్షించడం మనందరి కర్తవ్యం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విభాగాల అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. వాళ్లు కలసి నీటి కోసమే అనేక కార్యాచరణలు చేపట్టారు. ముఖ్యంగా ఇప్పటికే ఉన్న వర్షం నీటి సంగ్రహణ కట్టడాలను శుభ్రం చేయడం, అవసరమైన చోట కొత్త నీటి సంగ్రహణ సౌకర్యాలను ఏర్పాటు చేయడం, నీటి వృథా తగకుండా చూసుకోవడం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఒక్కరిలో నీటి పరిరక్షణ పట్ల అవగాహన కలిగించడం, నీటి వాడకాన్ని గమనించేందుకు స్కోరు కార్డులు తయారు చేయడం, కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ , అధ్యాపకులు విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం అంతటా ఉత్సాహంగా సాగింది. చివర్లో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర








(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, మే 17)

మండలంలోని పి నాయుడుపాలెం గ్రామపంచాయతీ నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర 3వ శనివారం కార్యక్రమంలో భాగంగా ఈనాటి థీమ్ బీట్ ద హీట్ దీనిలో భాగంగా పి నాయుడుపాలెం గ్రామ పంచాయతీ నందు గ్రామ మాజీ సర్పంచ్ కూరాకుల కరుణాకర్‌రెడ్డి తన సొంత నిధులతో చలివేంద్రం ఏర్పాటు చేశారు. అంతేగాక గ్రామంలో వేసవి దృష్ట్యా గ్రామ ప్రజలకు 200 మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం మండల డిప్యూటీ ఎంపీడీవో పి అజిత, గ్రామ సర్పంచ్ బొంత కరుణప్రియ, గ్రామ సచివాలయం ఆవరణలో మొక్కలు నాటి వేసవికాలంలో ప్రజలు ఎండ తీవ్రతను ఏ విధంగా ఎదుర్కోవాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పి శంకర్, గ్రామ మాజీ వైస్ ప్రెసిడెంట్ ఈస్తర్ల ఏడుకొండలు, గ్రామ నాయకులు అలుగుండ్ల శ్రీనివాసరెడ్డి, మోరబోయిన నరసింహారావు, కూరాకుల సుబ్బారెడ్డి, కోరుకుంట్ల శ్రీనివాసరెడ్డి, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రామికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన కన్వీనర్



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మే 17)

మండలంలోని దేవరాజుగట్టు గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా జాతీయ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను టిడిపి మండల అధ్యక్షుడు మెట్టు శ్రీనివాసరెడ్డి శనివారం పరిశీలించారు. ఎండ తీవ్రత బాగా ఉన్నందున పనులు చేస్తున్న శ్రామికులకు మజ్జిగ ప్యాకెట్లు , మంచినీరును గ్రామ పంచాయతీ తరపున గ్రామ సర్పంచ్ మెట్టు లక్ష్మీ శ్రీనివాస రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మక చేపట్టిన ఉపాధి హామీ పథకం ఎన్నటికీ మరువలేనిదని, రోజంతా ఎండలో పని చేయకుండా ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు పనిచేసి సాధారణ జీవనం గడుపుతున్న ఉపాధి శ్రామికులకు ఉపాధి హామీ పథకం ఉపయోగకరంగా ఉందని మెట్టు శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎండ తీవ్రత బాగా ఉన్నందువలన ఉపాధి శ్రామికులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పంచాయతీ కార్యదర్శి వేముల సంధ్య కుమారి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మురళీమోహన్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ మెట్టు వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛభారత్ కార్యక్రమం




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 17)

మండల కేంద్రమైన ఉలవపాడు జిల్లా పరిషత్ కార్యాలయం నందు శనివారం ఎంపీడీవో ఎన్. విజయ ఆధ్వర్యంలో స్వచ్ఛంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ శ్రామికుల చేత ప్రతిజ్ఞ చేయించడం మొక్కలు నాటించడం చెత్త వేరువేత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్. విజయ, ఏపీవో షేక్ అబ్దుల్లా టిఏ. చెన్నయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, ఉపాధిహామీ శ్రామికులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించిన తహసీల్దార్ శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, దక్కిలి, మే 17)

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని తహసీల్దార్ ఎం. శ్రీనివాసులు నిర్వహించారు. కార్యాలయ ప్రాంగణంలోని పిచ్చి మొక్కలు, ముళ్ల కంపలు, చెత్త చెదరాలను తొలగించి కాల్చి వేశారు. మన పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల క్రిమి కీటకాలు, దోమలు వృద్ధి చెందకుండా ఉంటాయని తద్వారా మనం అనారోగ్యం బారిన పడకుండా ఉంటామని అన్నారు. ప్రతి ఒక్కరూ వారి వారి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ తాటిమల్ల వీరయ్య గుండెపోటుతో మృతి

(షణ్ముఖ వెలుగు, దక్కిలి, మే 17)



వడ్డీపల్లి గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ తాటిమళ్ళ. వీరయ్య (43) గుండెపోటుతో శుక్రవారం అర్ధరాత్రి చనిపోయారు. వీరయ్య స్వగ్రామం దక్కిలి మండలంలోని డి ఉప్పరపల్లి గ్రామం (గొల్లపల్లి) వారికి భార్య, ఓ బాబు ఉన్నారు. విధులు పట్ల అంకితభావంతో పనిచేయడమే కాక, సౌమ్యుడిగా, మృదుభాషిగా అందరితో కలిసిమెలిసి ఉండేవారని తన సహచర సిబ్బంది మాట్లాడారు. వీరయ్య మృతి పట్ల మండలంలోని గ్రామ సచివాలయ సిబ్బంది తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

# అత్త కుటుంబం నుంచి రక్షణ కల్పించాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 17)

మండవవారిపాలెం గ్రామానికి చెందిన మండవ అపర్ణ తన అత్త కుటుంబం నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ మీడియా సమావేశంలో తన ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆమె నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. మండువవారిపాలెం గ్రామానికి చెందిన మండవ రామకృష్ణ అనే వ్యక్తితో మూడేళ్ల క్రితం వివాహం తమ కుమార్తెకు జరిగిందని అతను మానసికంగా సరైన వ్యక్తి కాదని, తన భర్త పెదనాన్న మండవ రామ్మోహన్‌రావు మాటలు వింటూ తనను మానసికంగా శారీరకంగా హింసిస్తున్నాడని అన్నారు. తన భర్త తరఫు ఆస్తి కోసం తనపై లేనిపోని ఆరోపణలు చేస్తూ భార్య భర్తలకు కాకుండా గొడవలు సృష్టించి రెండు పర్యాయాలు తనపై దాడి చేశారని చెప్పిందన్నారు. అయినా గాని తన భర్తతో సహజీవనం సాగించటానికి మొండిగా ప్రయత్నాలు చేస్తున్న తనపై తన తండ్రి తల్లిపై దాడి చేసి గాయపరిచారని అన్నారు. ఈ విషయమై మహిళాభ్యుదయ సమితి అధ్యక్షురాలు తేళ్ల అరుణ దగ్గరకు వెళ్ళగా ఆమె సాయంతో జరిగిన ఘటనలపై తాలూకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. వెంటనే వారికి స్టేషన్ బెయిల్ వచ్చింది. వారు అయినప్పటికీ తమను ఏదో ఒక మాటలతో హింసిస్తూనే ఉన్నారని ఈ నెల 18వ తేదీ ఉదయం అపర్ణ భర్త రామకృష్ణ, అత్తగారూ రాధిక, భర్త



పెదనాన్న రామ్మోహన్, ఇంకా వారి బంధువులు పదిహేను మంది కలిసి తాము ఉంటున్న ఇంటిపై దాడి చేసి తమను తన కుమార్తె అపర్ణను కొట్టి ఒక గంట లోపల ఇల్లు ఖాళీ చేయకపోతే మిమ్మల్ని లేపేస్తామని బెదిరించి వెళ్లారన్నారు. అందుకు మనస్థాపానికి గురై తమ కుమార్తె అపర్ణ ఆమె పురుగుల మందు తాగింది. వెంటనే ఆమెను 108లో రిమ్స్‌లో చేర్చగా ఆమె పరిస్థితి ఒకరోజు గడిస్తే గాని చెప్పలేమన్నారు. అపర్ణ అత్త వారిపై ఎఫ్ఐఆర్ కట్టినా వారికి వెంటనే స్టేషన్ బెయిల్ వచ్చిందని , తమను ఎవరు ఏమి చేయలేరని ఈరోజు తమపై దాడి చేసారు అన్నార. అపర్ణ అత్తవారి కుటుంబం నుండి ప్రాణహాని ఉన్నందున తమ కు రక్షణ కల్పించాలని వారిని బైండోవర్



చేయాలని వారి కోరారు. మహిళా అభ్యుదయ సమితి రాష్ట్ర అధ్యక్షురాలు తేళ్ల అరుణ మాట్లాడుతూ మండవ అపర్ణ కు న్యాయం జరిగేందుకు పోలీసులు కచ్చితంగా నిష్పక్షపాతంగా వ్యవహరించి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అపర్ణ ఆత్మహత్యకు ప్రయత్నానికి కారకులైన.. వారిని కఠినంగా శిక్షించాలని బాధితురాలికి వారి కుటుంబానికి న్యాయం జరిపించాలని డిమాండ్ చేశారు. పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన అపర్ణను వారి తల్లిదండ్రులను మహిళాభ్యుదయ సమితిరాష్ట్ర అధ్యక్ష, కోశాధికారులు తేళ్ళ అరుణ, బీరం అరుణలు వెళ్లి పరామర్శించారు.

# పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే అక్రమ అరెస్టులు

### వైసీపీ నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు, ఏపీఐఐసి మాజీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మే 17)




సీఎం చంద్రబాబుకి పాలన చేతకాక, హామీలు అమల్లో తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని వైయస్ఆర్‌సీపీ నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు ఏపీఐఐసి మాజీ చైర్మన్ మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకట రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. రెడ్ బుక్ రాజ్యాంగం అమలులో భాగంగా గత ప్రభుత్వంలో పనిచేసిన ఐఏఎస్ అధికారులు ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిల అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హామీల అమలు విషయంలో అన్నివర్గాల ప్రజల నుంచి ప్రభుత్వంపై వచ్చిన వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు, ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇలాంటి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా నాయకులు వైయస్ జగన్‌ను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా అవినీతికి ఆస్కారం లేకపోయినా మద్యం స్కామ్ జరిగినట్టు తప్పుడు వాంగ్మూలాలు సృష్టించి ఆయనకు సన్నిహితంగా ఉన్న వారిని అరెస్టు చేస్తున్నారని అన్నారు. వైయస్సార్‌సీపీ హయాంలో బెల్ట్ షాపులు పూర్తిగా రద్దు చేసి, మద్యం షాపులు తగ్గించి, అమ్మకాలు తగ్గిస్తే స్కాం జరిగిందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న దాదాపు అన్ని డిస్టిలరీలకు చంద్రబాబే అనుమతులిచ్చాడని, గత వైయస్సార్‌సీపీ పాలనలో ఒక్క డిస్టిలరీకి కూడా అనుమతివ్వలేదని స్పష్టం చేశారు. గత మా వైయస్సార్‌సీపీ పాలనలో మద్యం అమ్మకాలను ప్రభుత్వమే నిర్వహిస్తే, కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోంది. వీధివీధినా బెల్ట్ షాపులు తెరిచి 24 గంటలూ ఇష్టారాజ్యంగా మద్యం అమ్మకాలు చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబుకి దమ్ముంటే తన మీద నమోదైన ఇన్నర్ రింగ్‌రోడ్డు స్కాం, లిక్కర్ కుంభకోణం, ఏపీ ఫైబర్‌నెట్ స్కాం, స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణాలపై విచారణకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రాష్ట్రం తిరోగమనంలో పయనిస్తోందని, ఐఏఎస్, ఐపీఎస్‌లనే కాకుండా పారిశ్రామికవేత్తలను కూడా బెదిరిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వ వేధింపులతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని, అరాచక పాలనతో ఎంతోకాలం ప్రజాచైతన్యాన్ని అడ్డుకోలేరని అన్నారు. రాబోయే రోజుల్లో వైయస్సార్‌సీపీ నేతృత్వంలో ప్రజా ఉద్యమాలతో కూటమి ప్రభుత్వానికి ఖచ్చితంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

## ప్రతి ఇంట్లో రూఫ్‌టాప్ గార్డెన్స్ ఏర్పాటు చేయాలి

### మొక్కలు నాటడం...సంరక్షించడం ప్రతిఒక్కరి బాధ్యత

### బీట్ ద హీట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆనంద్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 17)

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మొక్కలను విరివిగా పెంచాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా నెల్లూరు నగరంలోని రిత్విక్ ఎన్ క్లేవ్‌లోని వాటర్‌ట్యాంక్ పార్కులో శనివారం బీట్ ద హీట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, నగర కమిషనర్ నందన్, స్థానిక నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, స్థానికులు, అధికారులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెలా మూడోశనివారం స్వర్ణ ఆంధ్ర..స్వచ్ఛ ఆంధ్ర పేరుతో ప్రభుత్వం పర్యావరణ హితం కోసం ప్రత్యేక థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ వారం బీట్ ద హీట్ పేరుతో వేసవి ఉష్ణోగ్రతలను తగ్గించుకోవడం, ఎండవేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా మెప్మా ఆధ్వర్యంలో 10 వేల కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా మహిళలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. పట్టణప్రాంతాల్లో భారీగా పెరుగుతున్న భవన నిర్మాణాల వలన రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత ఎక్కువగా పెరిగే అవకాశం వుందన్న కలెక్టర్, ఉష్ణోగ్రతలు కొంతమేర అయినా తగ్గించేందుకు కిచెన్ గార్డెన్స్, రూఫ్‌టాప్ గార్డెన్స్ పట్ల మహిళలు ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. దీంతో ఇంటికి అవసరమయ్యే కూరగాయలు కూడా లభిస్తాయని, ఖర్చు తగ్గుతుందని, పర్యావరణం మెరుగుపడి ఆహ్లాదకర వాతావరణం లభిస్తుందన్నారు. మనసుకు కూడా ప్రశాంతత లభిస్తుందన్నారు. జిల్లాలో మెప్మాసభ్యులు సుమారు 200మంది వరకు ఈ తరహా గార్డెన్స్‌ను తమ ఇంటిలో ఏర్పాటుచేసినట్లు చెప్పారు. మరో ఆరునెలల్లో సుమారు 10వేల మందికి అవగాహన కల్పించి కిచెన్ గార్డెన్స్‌ను ప్రోత్సహించనున్నట్లు చెప్పారు. ప్రతిఒక్కరూ స్థానికంగా ఖాళీగా వున్న స్థలాల్లో మొక్కలను నాటాలన్నారు. భవిష్యత్‌తరాల ప్రయోజనాల కోసం మొక్కలను నాటడం...వాటిని సంరక్షించడం మనందరి బాధ్యతగా భావించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు జాషువా, కార్పొరేషన్ అధికారులు, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నీరజ ఇంట్లోని రూఫ్ టాప్ గార్డెన్లను సందర్శించిన కలెక్టర్**

నగరంలోని పొదలకూరురోడ్డు లేక్‌వ్యూకాలనీలో గల ప్రైవేటు ఉపాధ్యాయురాలు నీరజ ఇంటిని కలెక్టర్ ఆనంద్ సందర్శించారు. ఇంటి వరండాలో, మిద్దెపైన కూరగాలు, పండ్లు, పూలు మొదల్కెన మొక్కలను పరిశీలించి నీరజ కుటుంబసభ్యులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. మొక్కలను ఎలా పెంచుతున్నారు? ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయి... ప్రతిరోజూ ఎంత సమయం కేటాయిస్తున్నారు... మొదల్కెన వివరాలను నీరజను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. తమ ఇంటికి అవసరమయ్యే కూరగాయలు తామే పండిరచుకోవడంతో పాటు మొక్కల పెంపకంతో మనసుకు ఆహ్లాదకరంగా వుంటుందని... మంచి ఆహారం లభించడంతోపాటు వేసవి ఉష్ణోగ్రత ప్రభావం కూడా తగ్గుతుందని.. ఇలా చాలా ప్రయోజనాలున్నాయని నీరజ కలెక్టర్‌కు వివరించారు. తన భర్త సురేష్ సహకారంతోనే ఈ మొక్కల పెంపకం సాధ్యమైందని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆమెను ప్రత్యేకంగా అభినందించి మెప్మా గ్రూపుల్లోని మహిళలకు ఇంట్లోనే మొక్కల పెంపకంపై అవగాహన కల్పించాలని, ఇందుకు మెప్మా తరపున సహాయసహకారాలు అందిస్తామని చెప్పారు. నీరజ కుటుంబసభ్యులతో కలెక్టర్ గ్రూపు ఫొటో దిగారు. నీరజ కుటుంబాన్ని స్ఫూర్తిగా తీసుకొని స్థానిక మహిళలందరూ కూడా మొక్కలు బాగా పెంచాలని...పర్యావరణాన్ని పరిరక్షించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి రాధమ్మ, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేసవి తాపానికి 8వ రోజు మజ్జిగ పంపిణీ







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 17)

జనసేవే దినచర్యగా వేసవి తాపానికి ప్రజలకు బాసటగా ప్రతిరోజు శ్రమిస్తున్న జనసైనికులకు, వీర మహిళలకూ వందనం,అభివందనం అని జనసేన నాయకులు అన్నారు. దాదాపుగా 1000 లీటర్ల మజ్జిగ ఉచితంగా 90 రోజులు నెల్లూరు సిటీ లో 5 కూడలి ల్లో జనసేన పార్టీ డొక్కా సీతమ్మ ఉచిత మజ్జిగ చదివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేశారు. 20వ రోజు చిల్డ్రన్స్ పార్క్ సెంటర్ జనసేన వీర మహిళ విజయలక్ష్మి గునుకుల ఆధ్వర్యంలో 8వ రోజు గాంధీ బొమ్మ సెంటర్ సెంటర్లో జనసేన స్టేట్ నాయకులు వేములపాటి అజయ్ వారి తల్లిదండ్రులు స్వర్గీయ వేములపాటి అనంతరామయ్య,కామేశ్వరి గార్ల జ్ఞాపకార్థం జనసేన నాయకులు ఏపీ టిడ్కో చైర్మన్, నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు, జనసేన క్రమశిక్షణ విభాగం హెడ్ శ్రీ వేములపాటి అజయ్ సూచనలతో సిటీ పర్యవేక్షకులు కిషోర్ గునుకుల పర్యవేక్షణలో నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని దాదాపు 5 చలివేంద్రాలు నిర్విరామంగా ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తూ వేసవి తాపం తీరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,విజయలక్ష్మీ,జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,వీర మహిళ శాంభవి,లక్ష్మీ కుమారి, బాలు, నరహరి, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాష్‌రాజ్ విమర్శ క్షమించరానిది ఇతను దేశ అంతర్గత ద్రోహి

### వెంటనే అరెస్టు చేయాలి

### బిజెపి నేత మిడతల రమేష్ డిమాండ్ చేశారు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 17)



భారత సైనికులకు మద్దతుగా దేశవ్యాప్తంగా జాతీయ జెండాలతో జరుగుతున్న తిరంగా యాత్రను ఉద్దేశించి ఓట్ల కోసం బిజెపి బిచ్చగాళ్లు వీధిలోకి వచ్చారని ప్రకాష్ రాజ్ వ్యాఖ్యానించాడు. తనను తాను ఒక అతీతమైన శక్తిగా భ్రమ పడుతూ పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడు. ఇతని మాటలలో దేశ వ్యతిరేక మనస్తత్వం బయటపడింది. సినిమాలలో ఏ పాత్రలోనైనా నటించు. కానీ నిజజీవితంలో నటన చేయడం ప్రమాదకరం. ఇది మంచిది కాదని బిజెపి నేత మిడతల రమేష్ హెచ్చరించారు. దేశసరిహద్దులలో ఉద్రిక్తల నడుమ తిరంగా యాత్ర సైనికుల మనోధైర్యం నింపుతుందనే కనీస జ్ఞానం కూడా లేకుండా పోయింది. నిజమైన సెక్యూరిస్టు ఎప్పుడు దేశ క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వ నిర్ణయాలను విమర్శించడు. సెక్యులర్ ముసుగులో ఉన్న ద్రోహి ప్రకాష్ రాజ్, సినీ పాపులారీటితో ప్రజల మైండ్ సెట్ కన్ఫ్యూజన్ చేయడానికి పరోక్షంగా పాకిస్తాన్‌కు మద్దతుగా ఈ ద్రోహి మాట్లాడుతున్నాడు. ఇతనిని దేశ అంతర్గత శత్రువుగా అరెస్టు చేయాలని రమేష్ డిమాండ్ చేశారు.




# ఉగ్రవాదాన్ని అంతం చేయడమే లక్ష్యం

## ఉగ్రవాదన్ని కూకటి వేళ్ళతో ఏరిపారేయటానికి ఎన్డిఏ ప్రభుత్వం ఏ చర్య తీసుకున్న యావత్ దేశం మద్దతు నిలుస్తుంది

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### 120 అడుగుల భారీ జాతీయ జెండాతో ర్యాలీ

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 17)

ఉగ్రవాదాన్ని అంతం చేయడం లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్ కార్యక్రమాన్ని ఎన్డీఏ ప్రభుత్వం నిర్వహించిందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా కందుకూరు పట్టణంలో శనివారం సాయంత్రం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణంలో భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ముందుగా పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం నుండి ర్యాలీగా అంకమ్మ గుడి, పోస్ట్ ఆఫీస్ సెంటర్, అంబేద్కర్ కూడలి మీదగా ఆర్టీవో ఆఫీస్ వరకు ర్యాలీ కొనసాగింది. ఎమ్మెల్యేతో పాటు ర్యాలీలో పాల్గొన్న ప్రజలు జాతీయ జెండాలు చేత పట్టుకొని బోలో భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో దేశభక్తి చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ తిరంగా ర్యాలీ చేపట్టడానికి గల ముఖ్య ఉద్దేశం ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసిన భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రాణ త్యాగం చేసిన వీర జవాన్లకు శ్రద్ధాంజలి అర్పించి దేశభక్తిని పెంపొందించటమని ఎమ్మెల్యే తెలిపారు. దేశ సమైక్యత సౌభ్రాతృత్వం ప్రతిబింబించేలా ప్రతి ఒక్కరు దేశభక్తి కలిగి ఉండాలని, ఆపరేషన్ సింధూర్ చేపట్టడం ద్వారా భారత సైనికుల సాహసాన్ని ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వం దృఢతను ప్రజలకు తెలియజేస్తుందన్నారు... ఆపరేషన్ సిందూర్ విజయంతో దేశ భద్రతపై మన నమ్మకం మరింత బలపడిందని పేర్కొన్నారు.. అనంతరం ఆర్డిఓ ఆఫీస్ వద్ద అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ కు అశ్రునివాళి అర్పించారు.. ఈ తిరంగా ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిటికిటి వెంకటేశ్వర్లు కందుకూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, మన్నేపల్లి వరప్రసాద్, జొన్నాదుల రాఘవయ్య, ఉన్నం భాస్కరరావు, జనసేన నాయకులు మదన్, హరిని ప్రజా వైద్యశాల డాక్టర్ మల్లికార్జున, టిడిపి నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, ఉన్నం వీరాస్వామి, షేక్ రూబీ, షేక్ సలాం, కొత్తూరు వెంకట సుధాకర్, చక్క కేశవులు, మురారి శెట్టి సుధీర్, కాకుమాని ప్రవీణ్, కల్లూరి శైలజ, మరియు ఎన్డీఏ కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజాప్రతినిధులు మహిళలు, బిఆర్ ఆక్స్ఫర్డ్ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..







# ట్రాక్టర్ల దొంగ అరెస్ట్

### రెండు ట్రాక్టర్లను, రెండు ట్రక్కులను ఒక రోటోవేటర్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు

### విలేకరుల సమావేశంలో సీఐ ప్రభాకర్‌రావు






(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, మే 17)

మండలంలోని ముటుకుల, కొండారెడ్డి కొష్టాలు గ్రామాలలో ట్రాక్టర్, ట్రక్కులు, రొటివేటర్ దొంగతనం కేసులో ఓ ముద్దాయిని అరెస్ట్ చేసినట్లు సిఐ సిహెచ్ ప్రభాకర్ తెలిపారు. ఆయన శనివారం పుల్లలచెరువు పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సై సంపత్ కుమార్ సమాచారం మేరకు ఈ నెల 10వ తేదీన సాయంత్రం 5.30 గంటల సమయంలో ఈ కేసులో ఫిర్యాదు వడితే వాగ్యా నాయక్ తన యజమాని అయిన యడవల్లి కోటేశ్వరరావు పొలంలోని మెస్సే ఫేర్గ్యునస్ ఏపీ 27 సిడి 3952 నెంబర్ గల ట్రాక్టర్,శక్తి మాన్ కంపెనీ రోటో వాటర్ తో వ్యవసాయం చేసుకుని వాటిని కొండారెడ్డి కొష్టాలు గ్రామానికి ఆనుకొని ఉన్న మెయిన్ రోడ్డు పక్కన ఉన్న విష్ణు వర్ధన్ రెడ్డి రేకుల షెడ్డును అద్దెకు తీసుకుని ట్రాక్టర్‌ను లోపల పెట్టి ఇంటికి తాళం వేసి వెళ్లగా,అదే రోజు రేకుల షెడ్డు తాళం పగులగొట్టి లోపల ఉన్న ట్రాక్టర్ ను,ట్రక్కును రొటివేటర్లను త్రిపురాంతకం మండలంలోని ఒక వాటర్ ట్యాంకర్,ముటుకుల గ్రామంలో ట్రాక్టర్ ట్రక్కును దొంగిలించుకు పోయారని ఆయన తెలిపారు.ట్రాక్టర్, రొటివేటర్ 8 లక్షలు,నీళ్ల ట్యాంకర్ 1,60 వేలు,ట్రక్కు 2 లక్షలు,ట్రక్కు,రొటివేటర్ విలువ 3 లక్షలు ఉంటుందన్నారు. ఈ నెల 16వ తేదీన పల్నాడు జిల్లా, నూజెండ్ల మండలం మృత్యుంజయ పురంలో ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న దూదేకుల. హుస్సేన్ ను బొల్లా పల్లి మండలంలోని గుట్లపల్లి గ్రామం మెయిన్ రోడ్డు పక్కన ఉన్నబ్రహ్మం గారి గుడి వద్ద ముద్దాయిని అరెస్ట్ చేసి, దొంగతనానికి గురైన ట్రాక్టర్, ట్రక్కులు, రొటివేటర్, నీళ్ల ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సంపత్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన దివ్యాంగులకు రిజర్వేషన్‌లు కల్పించాలి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 17)



మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో పొదిలి ఎంపీడీవో ఈదర విజయలక్ష్మిని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి జిల్లా అధ్యక్షులు ముల్లా మదార్ వలి కలిసి మండలంలోని అర్హులైన దివ్యాంగులకు బీసీ, ఎస్సీ, మైనారిటీ, తదితరుల కార్పొరేషన్‌లకు సంబంధించిన సబ్సిడీ రుణాలలో అర్హులైన దివ్యాంగులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 5శాతం రిజర్వేషన్ అమలు పరచాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన దివ్యాంగులకు మండలంలోని కొన్ని బ్యాంకులలో రుణాలు పొందాలంటే చాలా కష్టంగా మారిందన్నారు. దివ్యాంగులు మీరు ఏ విధంగా రుణాలు చెల్లిస్తారని దివ్యాంగుల ఆత్మ గౌరవాన్ని కించపరిచే విధంగా మాట్లాడుతున్నారని తెలిపారు. ఇది మంచిది కాదన్నారు. జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం విచారించి తమరే చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మండలంలోని అర్హులైన దివ్యాంగులు దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పూర్తిగా పరిశీలించి వారికి రుణాలు ఇచ్చే క్రమంలో బ్యాంకుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను కూడా తమరే విచారించి పరిష్కరించాలని కోరుకుంటున్నామన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జిల్లా బీ.సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దివ్యాంగులకు 5% రిజర్వేషన్ అమలుపరచాలని తమరికి ఆదేశాలు ఇచ్చి ఉన్నారన్నారు. ఆదేశాలను పటిష్టంగా అమలుపరచాలని కోరుకుంటున్నామన్నారు. అదే విధంగా మండలంలోని తమ పరిధిలో ఉన్న పంచాయితీలు, గ్రామ వార్డు సచివాలయాలలో దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తూ వారి కోసం కార్యాలయాలలో ర్యాంపులు, వీల్ చైర్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో మండలంలో దివ్యాంగుల హక్కుల చట్టం పటిష్టంగా అమలుపరిచే విధంగా చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టైలర్ సుభాని, మందుల కృష్ణ, సయ్యద్, ఆరిఫా, తదితరులు పాల్గొన్నారు.

# బాలయపల్లి ఎంపిడివోగా శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, డక్కిలి, మే 17)

తిరుపతి జిల్లా బాలయపల్లి మండల నూతన ఎంపిడిఓగా కె. శ్రీనివాసులు శనివారం బాధ్యతలు స్వీకరిచారు. అన్నమయ్య జిల్లా గాలివీడు మండలంలో డిప్యూటీ ఎంపిడివోగా పనిచేస్తూ ప్రమోషన్ బదిలీ పై బాలయపల్లి మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ మండల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తానని తెలిపారు.

# అరుణకుమారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 17)

నెల్లూరు నగరంలోని మూలాపేటలో సీనియర్ న్యాయవాది, మాజీ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామిశెట్టి అరుణకుమారి భౌతికకాయానికి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాళులర్పించారు. అరుణకుమారి కుటుంబసభ్యులకు పరామర్శించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతున్నిప్రార్థిస్తున్నామని ఎమ్మెల్యే సోమిరెడ్డి తెలిపారు.



# పరిసరాలు పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత

### ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

### వేసవి దృష్ట్యా ప్రజలు చల్లని నీరు, మజ్జిగ ఎక్కువగా త్రాగాలి

### మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మే 17)

పరిసరాలు పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం జరుగుమల్లిలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంప్, చలివేంద్రంను ప్రారంభించారు. అనంతరం మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ మన చుట్టూ పరిసరాలు మనమే శుభ్రపరుచుకోవాలి పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత. గ్రామంలో సైడ్ కాలవలు డ్రైన్లు శానిటేషన్ సిబ్బంది ఎప్పటికప్పుడు శుభ్రపరచాలి. ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి. చెట్లు,అడవులను సంరక్షించాలి. ప్రస్తుతం వేసవి దృష్ట్యా ప్రజలు చల్లని నీరు, మజ్జిగ ఎక్కువగా త్రాగాలి. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పొలాల్లో నీటి తొట్లు ఏర్పాటు చేసి ప్రభుత్వం పశువులకూ నీరందిస్తోంది. స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చేందుకు ముందుకు రావాలని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు.

# గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్



(షణ్ముఖ వెలుగు, డక్కిలి, మే 17)

స్వచంద్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు మూడో శనివారం రాపూరు-మద్దెలమడుగు వద్ద ఉన్న అటవీశాఖ కార్యాలయం ఆవరణంలో వేసవి తాపన్ని తట్టుకోవడానికి స్వచ్ఛమైన మంచినీటి ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగిందని రాపూరు అటవీశాఖ రేంజి అధికారి పందిళ్ల రవీంద్రబాబు తెలిపారు. అలాగే వన్యప్రాణుల దాహార్తి తీర్చడం కోసం సాసర్‌లో నీటి నిల్వ చేయడం జరిగిందన్నారు. అలాగే చలువ పందిళ్లు ఏర్పాటు చేసి అందులో మట్టి కుండల్లో మంచి నీరు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రయాణికులు, పాదచారులు అందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజి అధికారి ఖాజా రసూల్, వర ప్రసాద్, చంద్రశేఖర్, సల్మాన్ రాజ్, షఫీ, రంజీత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# డక్కిలి అటవీశాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్





(షణ్ముఖ వెలుగు, డక్కిలి, మే 17)

మండల కేంద్రంలోని స్థానిక అటవీశాఖ అతిథి గృహంలో "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్" కార్యక్రమం నిర్వహించారు. అటవీ శాఖ సిబ్బంది అతిథి గృహంలో పిచ్చి మొక్కలు, చెత్త, ముళ్ల కంపలును తొలగించారు. అతిథి గృహంలో పూల మొక్కలకు నీరు పట్టి సుందరీకరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓలు కోటేశ్వరరావు, ప్రతాప్‌రెడ్డి, ఎఫ్‌బిఓ సందీప్, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

# ఫెన్సింగ్ రాళ్లకు బర్రెలు కట్టొద్దని చెప్పినందుకు దాడి ఒకరికి తలకు బలమైన గాయాలు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 17)

సైదాపురం మండలం తురిమెర్ల గ్రామంలో ఫెన్సింగ్ రాళ్ళకు బర్రెలు కట్టొద్దని సమిడిబోయిన రమాదేవి అనటంతో ఇంటి పక్కనే సూరేపల్లి శ్రీకాంత్, సూరేపల్లి వెంకటరమణయ్య, సూరేపల్లి శ్రీనివాసులు శనివారం కర్రలతో దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటన లో మహిళ అని చూడకుండాసమీడిబోయిన రమాదేవిని సూరేపల్లి శ్రీనివాసులు జుట్టు పట్టుకుని బూతులు తిడుతూ రోడ్డుపై ఈడుస్తూ దాడి చేశారు. సమిడిబోయిన సంపత్‌ను సూరేపల్లి శ్రీకాంత్ దాడి చేయగా తలకు బలమైన గాయాలు అయ్యాయి. అలాగే సమిడిబోయిన సంతోష్‌ను సమిడిబోయిన శ్రీనివాసులు పై కర్రలతో దాడి చేశారు. అన్న కుటుంబం దాడి జరుగుతుందని అడ్డు కోవడానికి పోయిన సమీడిబోయిన సుధాకర్‌ను చేతి పై కర్రతో దాడి చేశారు. ఈ మేరకు బలమైన సమిడిబోయిన సంపత్‌ను గూడూరు ఏరియా ఆసుపత్రిలో చేర్పించగా తలకు ఐదు కుట్లు వేసి ఒంటి పై గాయాలకు చికిత్స అందిస్తున్నారు. పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 17)

ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా శనివారం రోజున విద్యార్థులతో ముందుగా పుస్తక పఠనం , భారత,రామాయణాల మీద అవగాహన కల్పించి అనంతరం వారిలో దాగి ఉన్న సృజనాత్మక శక్తి వెలికితీసే క్రమంలో వారికి ఖోఖో పోటీలు నిర్వహించడం జరిగిందని గ్రంథాలయ పాలకుడు డి కోటేశ్వరరావు తెలిపారు.





# కరచాలనం చేసుకున్న ఇంటూరి, బుర్రా



(షణ్ముఖ వెలుగు, వలేటివారిపాలెం, మే 17) మండలంలోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకొనే క్రమంలో ఎదురు పడ్డ కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని, మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్, ఇద్దరు పలకరించుకుని కరచాలనం చేసుకున్నారు. బుర్రా వెంట నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన జాబ్ కార్డులు అందేలా చర్యలు



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మే 17)
కొండపి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొండపి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాన అంశాలుగా కొత్త రేషన్ కార్డులు జాతీయ ఉపాధి పనికి సంబంధించి నూతన జాబ్ కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకి ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ప్రెసిడెంట్లు, వార్డు నెంబర్లు విజ్ఞప్తి చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరలోనే రేషన్ కార్డులు పెన్షన్లు అందిస్తామని ఎంపీడీవో రామాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మురళి, ఇరిగేషన్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఆర్ అండ్ బి, అగ్రికల్చర్, విద్యుత్‌శాఖ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి వెళ్లి బియ్యం పంపిణీ చేయాలి



(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, మే 17)
మండల పరిషత్ కార్యాలయంలో శనివారం డీలర్స్, ఎండీయూ ఆపరేటర్లకు సమీక్ష సమావేశాన్ని తహసిల్దార్ రమేష్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి బియ్యం పంపిణీ చేయాలని సూచించారు. రేషన్ కార్డు లు లేనివారు పెళ్లి అయినవారు రేషన్ కార్డు కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ బాల వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి




(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, మే 17)
వాతావరణంలో సమతూల్యతలు దెబ్బతినకుండా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పంచాయతీరాజ్ ఎఈ అల్లొభక్షు అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం " బీట్ ద హీట్ " కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వేసవిలో ప్రజలు ఎండ తీవ్రత, వడగాలుల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ఆంజనేయరాజు, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, పంచాయతీ కార్యదర్శులు నాగూర్ లాలు, బాలకోటేశ్వరావు, సచివాలయ సిబ్బంది శివ కృష్ణారెడ్డి, శ్యామ్, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి నేతల దృష్టికి విద్యాశాఖ సమస్యలు

### ఆపస్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 17)
ప్రస్తుత పరిస్థితుల్లో పాఠశాల విద్యాశాఖలో నెలకొన్న సమస్యలు,ఇబ్బందుల గురించి ముఖ్యంగా తెలుగు మీడియం సమాంతరంగా కొనసాగించాలని, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 45 దాటితే రెండో సెక్షన్‌గా పరిగణించి, అనంతరం ప్రతి 30 మందికి అదనపు సెక్షన్లు ఏర్పాటు చేయాలని, మిగులు ఉపాధ్యాయులను ప్రాథమిక పాఠశాలల్లో క్లస్టర్ స్కూల్స్‌లో నియమించడం సరికాదని, రాష్ట్రవ్యాప్తంగా మూడంచెల పాఠశాల వ్యవస్థ మాత్రమే కొనసాగించాలని, ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి 20 మందికి ఒక ఉపాధ్యాయుని కేటాయించాలని, మోడల్ ప్రైమరీ స్కూల్స్‌కు పిఎస్ హెచ్‌ఎంలుగా ఎస్ జి టి లకు ప్రమోషన్లు ఇచ్చి పంపాలని తదితర డిమాండ్లను ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఆపస్) రాష్ట్ర అధ్యక్షులు యస్ బాలాజీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ సత్యనారాయణ, రాష్ట్ర సంఘటన కార్యదర్శి సిహెచ్ శ్రావణ్ కుమార్ లు నేడు విజయవాడలో కూటమి ప్రభుత్వంలో భాగమైన భారతీయ జనతా పార్టీ (బిజెపి) రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, రాష్ట్ర ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ యన్ మధుకర్‌ని కలిసి వినతి పత్రాలు ఇచ్చి కోరారు. హై స్కూల్ ప్లస్‌లను కొనసాగిస్తూ ఖాళీగా ఉన్న పీజీటీ స్థానాలను స్కూల్ అసిస్టెంట్ లను నియమించాలని, రెగ్యులర్ ప్రాతిపదికన ప్రమోషన్లు ఇవ్వాలని, ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలకు తగిన కృషి చేయాలని కోరారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్ మధుకర్ గారు స్పందిస్తూ త్వరలోనే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారితో సమావేశం ఏర్పాటు చేస్తామని, తాము కూడా త్వరగా చొరవ తీసుకొని తీసుకుని విద్యాశాఖలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.





# సింగరబోట్లపాలెంలో స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్ర

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 17)
మండలంలోని సింగరబొట్లపాలెంలో శనివారం ఎంపీడీవో డాక్టర్ పి సుజాత ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా బీట్ ది హిట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా చలివేంద్రాలను సందర్శించడం, మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఎంపీడీవో డాక్టర్ పి సుజాత మాట్లాడుతూ వేసవి లో వేడిమిని తట్టుకునే అందుకు గ్రామాల్లోని ప్రజలకు తగు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మూడో శనివారం ఈ కార్యక్రమం డిసెంబర్ వరకు జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి నాగేశ్వరరావు, అంగన్‌వాడీ సూపర్వైజర్ రమాదేవి, మెడికల్ ఆఫీసర్లు, రమణారెడ్డి, గ్రామ నాయకులు, సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.









# సైనికులారా సలాం

## ఆపరేషన్ సింధూర్ విజయాన్ని కీర్తిస్తూ సర్వేపల్లి నియోజకవర్గంలో తిరంగా యాత్ర ముత్తుకూరులో త్రివర్ణ పతాక రెపరెపలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 17)
సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజానీకం కదం తొక్కారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి, జనసేన ఇన్ చార్జి బొబ్బేపల్లి సురేష్ నాయుడు, సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. భారత్ మాతాకీ జై నామం...అమరవీరులకు ఘననివాళి అంటూ మార్మోగాయి. ముత్తుకూరు తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు సాగిన ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం ఘనంగా జరిగింది.








# పోలీస్ స్టేషన్‌లలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 17)
ప్రతి నెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంను ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్లలో "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ స్టేషన్ లలో శుభ్రం చేయడంతో పాటు ఆవరణం, చుట్టూ ఉన్న చెత్త, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. గుణపం, పారలు చేతబట్టి పిచ్చి మొక్కలు తొలగించారు. చెట్లకు పాదులు తీసి నీరు పోశారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా ఈ కార్యక్రమం చేపట్టారు. మన చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణం నెలకొంటుందని, అందువలన మనసు ప్రశాంతతతో కూడి ఆరోగ్యకర వాతావరణంలో, క్రమశిక్షణగా విధులు నిర్వర్తించవచ్చున్నారు.

## ఎపిజిఈఎ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయండి

### జిల్లా అధ్యక్షుడు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి




(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 17)
ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కనిగిరి తాలూకా యూనిట్ కార్యవర్గ సమావేశం శనివారం కనిగిరి పట్టణంలోని వైష్ణవి మహిళా డిగ్రీ కాలేజి నందు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశం జూన్ 5న విజయవాడలో రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్ సూర్యనారాయణ నాయకత్వంలో జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన బకాయిలు, రాయితీలు, పి ఆర్ సి గురించి చర్చించి భవిష్యత్తులో ఉద్యోగుల సమస్యలను పరిశీలించడంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలో రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి కనిగిరి తాలూకా నుండి అధిక సంఖ్యలో అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రామన వెంకటేశ్వర రెడ్డి, కనిగిరి తాలూకా యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు రమేష్ బాబు, జి వి సుబ్రహ్మణ్యం, కోశాధికారి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కె. ప్రసాద్ రెడ్డి, ఎస్ కె మస్తాన్ వలి, పి. గోపినాథ్, సంయుక్త కార్యదర్శులు చంద్ర కుమారి, ఉస్మాన్ బాష, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార ప్రకటల బోర్డులు రోడ్డుపైకి రాకుండా చూడాలి

## కమిషనర్ కెఎల్ నారాయణ రెడ్డి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 17)
పొదిలి పట్టణంలోని విశ్వనాధపురం సెంటర్ జూనియర్ కాలేజీ రోడ్డు, గీతాంజలి హైస్కూల్ వీధిలో ఉన్న వ్యాపారస్తులకు శనివారం రాత్రి నగర పంచాయతీ కమిషనర్ కెఎల్ నారాయణరెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. వ్యాపార ప్రకటలకు సంబంధించిన బోర్డులు రోడ్డుపైకి రాకుండా చూడాలని తెలిపారు. అన్ని వీధుల్లో సైడ్ కాలువలు కనిపించే విధంగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. ఇలాగే కొనసాగితే త్వరలో వ్యాపార ప్రకటన రుసుము కూడా వసూలు చేస్తామని కమిషనర్ నారాయణ రెడ్డి తెలిపారు. పొదిలిలో డ్రైనేజీ, ట్రాఫిక్ విషయలో వ్యాపారస్తులు, ప్రజలు బాధ్యతారాహిత్యంగా ఉన్నారని కమిషనర్ కె ఎల్ నారాయణరెడ్డి అసహనం వ్యక్తం చేశారు. పరిధి దాటి ముందుకు వచ్చి కాలువలు మూసేసారని కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు కమిషనర్ తెలిపారు.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com